జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం





WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



రంగారెడ్డి మంగళవారం 11 మార్చి 2025 సంపుటి : 15 సంచిక : 189 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from : GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## సిరియాలో ప్రతీకార హత్యలు.. ఎక్కడ చూసినా శవాలే..!




- ★ సిరియాలో దాడులు తీవ్రతరం
- ★ గత 48 గంటల్లోనే 745 ప్రతీకార హత్యలు
- ★ మగవారిని ఇళ్ల పైకప్పు మీదకు చేర్చి కాల్చేస్తున్నారు
- ★ మార్చి 6 నుంచి 973 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ వెల్లడి

## పన్నులు తగ్గించాలని కోరవద్దు




- ★ జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయొద్దు
- ★ పన్నులు తగ్గించడం వల్ల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం సాధ్యం కాదు
- ★ ధనవంతుల నుంచి పన్నులు వసూలు చేసి పేదల అవసరాలకు వినియోగించడం ప్రభుత్వ దార్శనికత - కేంద్రమంత్రి గడ్కరీ

## క్రమ పద్ధతిలో రాష్ట్రానికి పెట్టుబడులు తెస్తున్నాం




- జగన్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.4వేల 500కోట్లు పెట్టి దిగిపోయారు
- అశోక్ లేల్యాండ్ సంస్థ వాహనాల బాడీబిల్డింగ్ తయారీ యూనిట్ ప్రారంభోత్సవంలో పాల్గొంటున్న లోకేశ్
- చిక్కీ, గుడ్డు, స్కూల్ కిట్స్‌లో రివర్స్ టెండరింగ్ లేకుండా వెయ్యికోట్ల ఆదా
- రాజకీయ వారసులను నిర్ణయించేది రాష్ట్ర ప్రజలే - చంద్రబాబు కాదు
- వీసీల నియామకాల్లోనూ కట్టుదిట్టమైన చర్యలు
- మొదటిసారి ఎమ్మెల్యేలకు రాజకీయ శిక్షణ తరగతులు అవసరం

## అమరావతిలో 13 సంస్థలకు

# భూ కేటాయింపులు రద్దు

- భూ కేటాయింపులు రద్దు చేస్తూ రాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం
- రెండు సంస్థలకు కేటాయించిన భూముల లొకేషన్ మార్పాం
- మంత్రి నారాయణ ఆధ్వర్యంలో సెక్రటేరియట్‌లో భేటీ
- అమరావతికి లక్షల కోట్లు అవసరం లేదు
- రాజధాని కోసం ప్రజల సొమ్ము ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టడం లేదు



ఏపీ రాజధాని అమరావతి లో 13 సంస్థలకు బిగ్ షాక్ తగిలింది. భూ కేటాయింపులు రద్దు చేస్తూ రాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. మంత్రి నారాయణ ఆధ్వర్యంలో సెక్రటేరియట్‌లో భేటీ అయిన ఈ కమిటీ.. రాజధానిలో పలు సంస్థలకు కేటాయించిన భూములపై సుదీర్ఘంగా చర్చించింది.అనంతరం కీలక నిర్ణయం తీసుకుంది. రాజధాని ప్రాంతంలో గతంలో131 సంస్థలకు భూములు కేటాయించామని మంత్రి తెలిపారు.మొత్తం 44 సంస్థలకు 2014-19 సమయంలో భూములు కేటాయించినట్లు తెలిపింది. అయితే వీటిలో 31 సంస్థలకు - వివరాలు 2 లో

## ప్రణయ్ కేసులో ఒకరికి ఉరి.. ఆరుగురికి జీవితఖైదు

- ప్రణయ్ హత్య కేసులో నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలన తీర్పు
- ఏ2 సుభాష్ శర్మకు ఉరిశిక్ష విధింపు
- మిగిలిన నిందితులకు జీవిత ఖైదు
- 6 ఏళ్లకు పైగా కోర్టులో విచారణ
- ప్రణయ్ హత్య కేసులో ఏ1గా ఉన్న నిందితుడు మారుతీరావు 2020లో ఆత్మహత్య
- న్యాయస్థానం తీర్పుతో నేరస్తులకు కనువిప్పు కలగాలి ప్రణయ్ తండ్రి పెరుమాల బాలస్వామి




## ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన విజయశాంతి




- ఏనాడూ ఇది కావాలని పార్టీని అడగలేదు
- కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పనిచేశా
- రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు నేను తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చా

## 39 సార్లు కాకుంటే 99 సార్లైనా పోతాం తప్పేంటి?

- బీఆర్ఎస్, బీజేపీపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం
- కేంద్రమంత్రులు హైదరాబాద్‌కు వచ్చి సమీక్షలు పెడితే కిషన్‌రెడ్డి ఎందుకు రాలేదు
- కేసీఆర్ బాధపడతాడని రాలేదా అని నిలదీత
- కేటీఆర్ చెల్లని రూపాయని వ్యాఖ్యానించిన సీఎం
- అభివృద్ధిని అన్ని ప్రాంతాలకు విస్తరించాలి
- కేసీఆర్‌ను బండకేసి కొట్టి అధికారంలోకి వచ్చా
- పదేండ్ల కాలంలో కట్టాల్సిన ప్రాజెక్టులు కట్టి ఉంటే ఇప్పుడు ఏపీతో సమస్య వచ్చేది కాదు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్, బీజేపీ నాయకులపై తీవ్ర విమర్శలు చేశారు. కేటీఆర్ చెల్లని రూపాయని వ్యాఖ్యానించిన సీఎం రాష్ట్రానికి పనికొచ్చే అంశాలను ప్రస్తావించాలని మీడియా ప్రతినిధులకు సూచించారు. మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి అనేక అంశాలను మీడియాతో పంచుకున్నారు.

**అభివృద్ధిని అన్ని ప్రాంతాలకు విస్తరించాలి :** బడ్జెట్‌లో ప్రాజెక్టులకు కేటాయించే నిధులు పరిమితంగానే ఉంటాయన్న సీఎం రేవంత్ రెడ్డి కేంద్రం నుంచి నిధులు ఇవ్వాలని కోరుతున్నట్లు వెల్లడించారు. ట్రిబుల్ ఆర్ ప్రాజెక్టుకు నిధులు ఇస్తామని గతంలో మోదీ హామీ ఇచ్చినందునే తాము అడుగుతున్నామని స్పష్టం చేశారు. మెట్రో తానే తెచ్చానన్న కిషన్ రెడ్డి చెబుతున్నందునే తాము నిధులు తీసుకురమ్మని కోరుతున్నట్లు వివరించారు. జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణకు అడ్డు పడుతున్నది ఈటెల రాజేంద్రనేకదా అని ఎదురు ప్రశ్నించారు. - వివరాలు 2 లో

## పాలన చేతగాక ప్రకృతి మీద కూడా నిందలా?




- సర్కారు నిర్లక్ష్యంతోనే ఎండుతున్న పంటలు
- ప్రకృతి వైపరీత్యం కాదు.. ప్రభుత్వ వైఫల్యం
- కేసీఆర్ ఇచ్చిన నీళ్లు రేవంత్ రాంగనే మాయమా?
- వరంగల్ జిల్లాలో లక్ష ఎకరాల్లో పంటలు ఎండినయ్
- బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్

## మొదటిపేజీ తరువాయి

# పన్నులు తగ్గించాలని కోరవద్దు



జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయొద్దని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పరిశ్రమ వర్గాలకు సూచించారు. పేదల కోసం సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి నిధులు అవసరం కాబట్టి..జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయొద్దని కోరారు. ఒకవేళ పన్నులు తగ్గిస్తే.. మరింత తగ్గించాలని కోరతారని, ఇది మనుషుల మనస్తత్వమని ఆయన వ్యాఖ్యానించారు. తాము కూడా పన్నులు తగ్గించడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నామని..కానీ దాని వల్ల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం సాధ్యం కాదని పేర్కొన్నారు.

**జాతీయ విద్యా విధానంపై ఆందోళన.. లోక్‌సభలో డీఎంకే – భాజపా**

ధనవంతుల నుంచి పన్నులు వసూలు చేసి..పేదల అవసరాలకు వినియోగించడం ప్రభుత్వ దార్శనికత అని మంత్రి అన్నారు. దేశంలో లాజిస్టిక్స్ ఖర్చు రెండేళ్లలోపు 9 శాతానికి తగ్గుతుందని పరిశ్రమ వర్గాలకు మంత్రి హామీ ఇచ్చారు. చైనాలో లాజిస్టిక్స్ ఖర్చు 8 శాతం ఉండగా.. యూఎస్, ఐరోపా దేశాల్లో 12 శాతం ఉందని తెలిపారు. మూలధన పెట్టుబడులను పెంచడం ద్వారా భవిష్యత్తులో దేశంలో మరిన్ని ఉద్యోగాలను సృష్టించవచ్చన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి దిగుమతులను తగ్గించి ఎగుమతులను పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# క్రమ పద్ధతిలో రాష్ట్రానికి



# పెట్టుబడులు తెస్తున్నాం

ఉపాధ్యాయ సమస్యలను ఓ క్రమపద్ధతిలో పరిష్కరించామని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్? వెల్లడించారు. అంగన్వాడీలకు సంబంధించిన పులు సమస్యలు పరిష్కరించామన్నారు. ఈ నెల 19న అశోక్ లేల్యాండ్ సంస్థ వాహనాల బాడీబిల్డింగ్ తయారీ యూనిట్ ప్రారంభోత్సవంలో తాను పాల్గొంటున్నట్లు లోకేశ్ తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్రానికి పెట్టుబడులు ఓ క్రమపద్ధతిలో ఒక్కొక్కటిగా తెస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో పెట్టుబడి పెట్టినవాళ్లకు ఇవ్వాల్సిన రాయితీల్లో 50శాతం వాటా అడిగారని కొందరు పారిశ్రామికవేత్తలు తమ దృష్టికి తెస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఇక అలాంటి పరిస్థితులు ఉండవని వారికి హామీ ఇచ్చి ఒప్పిస్తున్నామని లోకేశ్? స్పష్టం చేశారు.

**రాజకీయ వారసులను నిర్ణయించేది రాష్ట్ర ప్రజలే – చంద్రబాబు కాదు : మంత్రి లోకేశ్**

జగన్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.4వేల500కోట్లు పెట్టి దిగిపోయారని ధ్వజమెత్తారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక చిక్కీ, గుడ్డు, స్కూల్ కిట్స్‌లో రివర్స్ టెండరింగ్ లేకుండా వెయ్యికోట్ల ఆదా చేశామన్నారు. పాఠశాల విద్యార్థుల యూనిఫామ్?లోనూ నాణ్యత పెంచామని లోకేశ్? తెలిపారు. వీసీల నియామకాల్లోనూ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామన్నారు. మొదటిసారి గెలుపొందిన ఎమ్మెల్యేలకు రాజకీయ శిక్షణ తరగతులు కూడా అవసరం అని లోకేశ్ అభిప్రాయపడ్డారు. కొందరికి ప్రజలకు ఏం చేయాలి, క్యాడర్‌తో ఎలా ఉండాలో తెలియట్లేదు కాబట్టి పార్టీ పరంగా ఓ సెషన్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు చెప్తే వినేవారే ఉన్నారని లోకేశ్ అన్నారు.



# ఎమ్మెల్సీ అభ్యర్థిగానామినేషన్ దాఖలు చేసిన విజయశాంతి

ఒక ఆలోచన.. ముందుచూపుతో రాష్ట్ర ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని ఎమ్మెల్సీ అభ్యర్థి విజయశాంతి అన్నారు.ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా ప్రభుత్వం నెరవేర్చుతుందని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు.“నేను గతంలోనూ కాంగ్రెస్‌లో పనిచేశాను. కానీ, ఏనాడూ ఇది కావాలని పార్టీని అడగలేదు. పార్టీ హైకమాండ్ నాకు అవకాశం ఇచ్చినా.. నాకు వద్దు.. నేను ముందు పనిచేస్తా అని అన్నాను. గతంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పనిచేశాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# సిరియాలో ప్రతీకార హత్యలు.. ఎక్కడ చూసినా శవాలే..!



మొదటిపేజీ తరువాయి

సిరియాలో అంతర్యుద్ధం తీవ్ర స్థాయిలో జరుగుతున్నట్లు నివేదికలు వస్తున్నాయి. గత 48 గంటల్లోనే 745 ప్రతీకార హత్యలు చోటుచేసు కొన్నాయి. చాలా ప్రాంతాల్లోని మైనార్టీలైన అలావైట్లను అణచివేసే దిశగా ఈ దాడులు జరుగుతున్నాయి. గురువారం అసద్ మద్దతుదారులపై హెచ్‌టీఎస్ ప్రభుత్వానికి అనుకూల సాయుధులు దాడులు చేయడంతో ఘర్షణలు మొదలయ్యాయి.ఈ క్రమంలో అసద్ మద్దతుదారులను వెతికి మరీ చంపుతున్నట్లు ఓ బాధితుడు వెల్లడించాడు. వీధుల్లో శవాలు పడి ఉన్నాయని.. మగవారిని ఇళ్ల పైకప్పు మీదకు చేర్చి కాల్చేస్తున్నారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. బనియాస్ అనే ప్రాంతంలో రోహిబ్ కమెల్ అనే వ్యక్తి కుటుంబంతో కలిసి బాత్రూమ్‌లో దాక్కొని ప్రాణాలు కాపాడుకొన్నాడు. ఈ విషయాన్ని అతడే వెల్లడించాడు. “మా పొరుగు వారిపై సాయుధ మిలిటెంట్లు దాడులు చేస్తుండటంతో.. మేము లైట్లు ఆర్పేసి.. దాక్కొన్నాము. వీధుల్లో మృతదేహాలున్నాయి. ఈ పిల్లలు ఏం తప్పు చేశారు. అసద్ పాలన అంతం కావడానికి వీరు కూడా మద్దతు పలికారు” అని వెల్లడించాడు. ఇంటిలోకి సాయుధులు చొచ్చుకొచ్చి తన ఇద్దరు సోదరులు, అల్లుడిని హత్య. వాస్తవానికి అతడు అలావైట్ వర్గానికి చెందినా.. సుదీర్ఘకాలంగా అసద్‌ను వ్యతిరేకిస్తూ వచ్చాడు. దాదాపు పదేళ్లు జైల్లో గడిపాడు.ఇక రేవు నగరమైన లటాకియాలో పరిస్థితి ఘోరంగా ఉంది. అక్కడ ప్రభుత్వ సాంస్కృతిక కేంద్రం అధిపతి యాసిర్ సబౌహ్‌ను గుర్తుతెలియని దుండగులు కాల్చి చంపారు. అతడి ఇంటి ఎదుటే మృతదేహాన్ని పడేశారు. ఈ తీర ప్రాంత నగరంలో అలావైట్లు అత్యధికంగా ఉంటారు. ప్రస్తుతం అక్కడే అత్యధిక హింస చోటుచేసుకుంటోంది. మొత్తంగా మార్చి 6 నుంచి ఈ హింసలో 973 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ వెల్లడించింది. మరోవైపు దేశంలో తాజాగా చెలరేగిన హింసపై దర్యాప్తు చేస్తామని ఆ దేశ తాత్కాలిక అధ్యక్షుడు అహ్మద్ అల్‌షారా ఓ వీడియో సందేశంలో పేర్కొన్నారు. అదే సమయంలో అసద్ వర్గానికి చెందినవారు, విదేశీ శక్తుల కారణంగానే ఈ పరిస్థితి తలెత్తిందని ఆరోపించారు. ప్రస్తుతం తాము సంక్లిష్ట పరిస్థితిలో ఉన్నామన్నారు. సరికొత్త ముప్పును తాము ఎదుర్కొంటున్నామన్నారు. తమ దేశాన్ని అంతర్యుద్ధం దిశగా లాగుతున్నారన్నారు. సిరియాలో అలావైట్లు మతపరమైన మైనారిటీలు.. దేశ జనాభాలో వారు 12శాతం ఉంటారు. వారి మూలాలు షియా ముస్లింలలో ఉన్నాయి. అయితే వారి విశ్వాసాలు, పద్ధతులు భిన్నంగా ఉంటాయి. చారిత్రకంగా చూస్తే అలావైట్లు.. సిరియా తీర ప్రాంతంలో ఉంటారు. అదీ లటాకియా, టార్టస్‌లలో అధికంగా ఉంటారు. సిరియాను ఐదు దశాబ్దాలపాటు పాలించిన అసద్ కుటుంబం అలావైట్ల వర్గానికి చెందినదే. గత డిసెంబరు వరకు వారిదే ఆధిపత్యం. అసద్ పాలనలో అలావైట్లు కీలక స్థానాల్లో కొనసాగారు. సైన్యంలో,

# ప్రణయ్ కేసులో ఒకరికి ఉరి.. ఆరుగురికి జీవితఖైదు




మొదటిపేజీ తరువాయి

ప్రణయ్ హత్య కేసులో నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఏ2 అయిన సుభాష్ శర్మకు న్యాయస్థానం మరణ శిక్ష విధించింది. మిగిలిన నిందితులకు జీవిత ఖైదు ఖరారు చేసింది. తన కుమార్తెను కులాంతర వివాహం చేసుకున్నాడనే నెపంతో మిర్యాలగూడ పట్టణానికి చెందిన మారుతీరావు అనే వ్యక్తి 2018 సెప్టెంబర్ 14న సుపారీ గ్యాంగ్‌తో యువకుడు ప్రణయ్‌ను హత్య చేయించాడు. కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పోలీసులు విచారణ పూర్తి చేసి, 8 మందిని నిందితులుగా పేర్కొంటూ న్యాయస్థానంలో 2019లో ఛార్జిషీట్ దాఖలు చేశారు. 6 ఏళ్లకు పైగా కోర్టులో విచారణ సాగగా, ఇటీవలే వాదనలు ముగిశాయి. తాజాగా ఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలన తీర్పునిచ్చింది. సంచలన తీర్పును వెలువరించిన కోర్టు : ప్రణయ్ హత్య కేసులో ఏ1గా ఉన్న నిందితుడు మారుతీరావు 2020లో ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ కేసులో ఏ2 సుభాష్ కుమార్ శర్మ, ఏ3 అస్గర్‌అలీ, ఏ4 బారీ, ఏ5 కరీం, ఏ6 శ్రవణ్‌కుమార్, ఏ7 శివ, ఏ8 నిజాంలు మిగిలిన నిందితులుగా ఉన్నారు. వీరిలో సుభాష్ శర్మకు బెయిల్ రాకపోవడంతో జైల్లోనే ఉండగా, అస్గర్ అలీ వేరే కేసులో జైలులో ఉన్నాడు. మిగిలిన వారందరూ బెయిల్ మీద బయటకు వచ్చారు. అనారోగ్య సమస్యలు ఉన్నాయని, తమపై ఆధారపడిన తల్లిదండ్రులు, పిల్లల కోసం శిక్ష తగ్గించాలని నిందితులు న్యాయస్థానాన్ని వేడుకున్నారు. తనకు ఈ కేసుతో సంబంధం లేదని అమృత బాబాయ్ శ్రవణ్ కుమార్ అన్నారు. ముగ్గురు పెళ్లికాని పిల్లలు ఉన్నందున దయచూపాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. వారందరికీ ఈ తీర్పు గుణపాఠం కావాలి : ప్రణయ్ హత్య కేసులో నల్గొండ కోర్టు సంచలన తీర్పు నేపథ్యంలో ప్రణయ్ తండ్రి పెరుమాల బాలస్వామి స్పందించారు. తన కుమారుని పరువు హత్యపై నల్గొండలో ఈరోజు న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో నేరస్తులకు కనువిప్పు కలగాలని అన్నారు. న్యాయం కోసం జస్టిస్ ఫర్ ప్రణయ్ అంటూ పోరాటం చేశామని అన్నారు. ఈ హత్య తర్వాత చాలా పరువు హత్యలు జరిగాయని వారందరికీ ఈ తీర్పు గుణపాఠం కలగాలని బాలస్వామి అన్నారు.‘మేము ప్రణయ్ హత్య ద్వారా చాలా కోల్పోయాం. అమృతకు భర్త లేడు. నాకు కొడుకు లేడు. నా మనువడికి నాన్న లేడు’ అని ప్రణయ్ తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు. సుభాష్ శర్మకు ఉరిశిక్ష మిగతా ఆరుగురికి యావజ్జీవ కారాగార శిక్ష పడిందని ఈ క్రమంలో వారి కుటుంబాలు కూడా బాధపడుతుంటాయని, తనకు ఎవరిపై కోపం లేదన్నారు. వారు కూడా ఈ రకమైన హత్యలకు పాల్పడడం విచారకరమని ప్రణయ్ తండ్రి అన్నారు. ఇలాంటి విషయాల్లో ఏదైనా ఉంటే చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. ఈ తీర్పుతో పరువు హత్యలు ఆగిపోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇదీ జరిగింది : మారుతీరావు కుమార్తె అమృతను ప్రణయ్ అనే యువకుడు 2018 జనవరిలో హైదరాబాద్‌లో ప్రేమపెళ్లి చేసుకున్నాడు. వీరి వివాహంతో రెండు కుటుంబాల మధ్య విభేధాలు వచ్చాయి. దీంతో ఇరు కుటుంబాలు పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. ఈ క్రమంలోనే తాను ప్రణయ్‌తోనే ఉంటానని పోలీసుల సమక్షంలో అమృత తేల్చిచెప్పింది. 2018 సెప్టెంబరు 14న వైద్య పరీక్షల కోసం భర్త ప్రణయ్?, అత్త ప్రేమలతతో కలిసి అమృత ఆస్పత్రికి వెళ్లింది. హాస్పిటల్? నుంచి తిరిగి వెళ్తుండగా

# పాలన చేతగాక ప్రకృతి మీద కూడా నిందలా ?

మొదటిపేజీ తరువాయి

రూపాయి కూడా ఇవ్వకుండానే మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలిచ్చినట్టు చెప్పి మహిళలను సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేసిండ్రు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరా మహిళా శక్తి వేడుకల్లో పరేడ్ గ్రౌండ్ సాక్షిగా ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు చెప్పిండ్రు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి 15 నెలలైనా పట్టించుకుంటలేరు.బీఆర్ఎస్ ప్రభుత్వం సూల్ యూనిఫాంల కుట్టుకూలి రూ.50 ఇస్తే రూ.75కు పెంచినట్టు రేవంత్‌రెడ్డి మరో అబద్ధం చెప్పిండ్రు. యూనిఫామ్స్ కుట్టే బాధ్యత మహిళా సంఘాలిచ్చినట్టు డబ్బా కొడుతున్నరు. అనేక మంది అధికారులను, మహిళా సంఘాలను అడిగిన. కేసీఆర్ సర్కారు ఇచ్చినట్టు రూ.50 మాత్రమే ఇచ్చిండ్రని చెప్పిండ్రు. రూ.75 ఇచ్చింది నిజమైతే ఏ ఊరిలో ఇచ్చిండ్రో చూపించు!ఎండల వల్ల పంటలు ఎండుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు భగ్గుమన్నారు. పాలన చేతగాక ప్రకృతి మీద కూడా రేవంత్‌రెడ్డి నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. ‘ఎండలకు పంటలు ఎండుతున్నయట! కేసీఆర్ ఉన్నప్పుడు ఎండలు లేవా? ఎండలు ముందు పుట్టినయా? రేవంత్ ముందు పుట్టిండా?’ అని ఎద్దేవాచేశారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని, రేవంత్ తెచ్చిన కరువని మండిపడ్డారు. ‘ఒకవైపు ఏపీ మొత్తం నీళ్లు తీస్కపోయింది. దేవాదులలో కావల్సినన్ని నీళ్లున్నయి. మోటర్లు ఆన్ చేయలేదు. వరంగల్ జిల్లాల్లో లక్ష ఎకరాల్లో పంట ఎండిపోతున్నది. రూ.7 కోట్ల బిల్లులు ఇవ్వలేదని దేవాదుల వద్ద కార్మికులు సమ్మె చేసిండ్రు. 32 రోజులు మోటర్లు ఆన్ చేయలేదు. నీళ్లన్నీ కిందికి పోయినయి. కేసీఆర్ హయాంలో నీళ్లు రాంగనే మోటర్లు వేసేవారు. కాంగ్రెస్ సర్కారు కమీషన్లు కుదరక రూ.7 కోట్ల బిల్లు ఇవ్వలేదు. కేసీఆర్ హయాంలో ఎండాకాలంలో చెరువులు మత్తళ్లు దుంకేవి. కాల్వలు నీళ్లతో కళకళలాడేవి. ఇది ప్రకృతి వైపరీత్యం కాదు, రేవంత్ వైఫల్యం. బేలగా మాట్లాడి తప్పించుకోలేరు’ అంటూ నిప్పులు చెరిగారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఎకరాకు రూ.10 వేల ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్‌చేశారు. తెలంగాణభవన్‌లో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, కరీంనగర్ జడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యురాలు సుమిత్ర ఆనంద్‌తో కలిసి హరీశ్ మీడియాతో మాట్లాడారు.

**రేవంత్ తరహాలోనే భట్టి :** డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సైతం సీఎం రేవంత్‌రెడ్డి తరహా అబద్ధాలు మాట్లాడుతున్నారని హరీశ్ విమర్శించారు. ‘భట్టి గారంటే నాకు గౌరవం. రాజకీయాల్లో కొద్దో గొప్పో విలువలు కలిగిన నాయకుడనే పేరుంది. రేవంత్‌రెడ్డి దుష్ట సావాసంతో ఇప్పుడు భట్టి కూడా చెడిపోయారు. బాడీ షేమింగ్ చేయడం, అబద్ధాలు మాట్లాడటంలో రేవంత్‌తో పోటీ పడుతున్నరు.’ అని అన్నారు.

**రేవంత్‌రెడ్డిదే పైశాచికానందం! :** ‘పైశాచికానందం ఎవరిది రేవంత్‌రెడ్డీ?’ అని హరీశ్ నిలదీశారు. ‘హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టించి.. లగచర్ల గిరిజన రైతులకు బేడీలు వేసి.. ఆశా వర్కర్లను పోలీసులతో కొట్టించి.. పేరు మర్చిపోయిండని అల్లు అర్జున్‌ను అరెస్టు చేయించి.. నిరుద్యోగుల వీపులు పగలగొట్టించి.. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యకు కనీసం అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా పైశాచికానందం పొందింది నువ్వు. అధికారంతో కండ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నవ్’ అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

**కేసీఆర్ ముందుచూపుతోనే ఖమ్మం సస్యశ్యామలం :** కేసీఆర్ ముందుచూపుతోనే గోదావరి జలాలు సాగర్ ఎడమ కాల్వలో తాజాగా కలిశాయని, ఖమ్మం జిల్లా సస్యశ్యామలం అవుతున్నదని హరీశ్ చెప్పారు. ‘కృష్ణా నది జలాలను ఏపీ తరలిస్తే, నేడు ఖమ్మం ప్రజలకు సీతారామ సాగర్ వరమైంది. కృష్ణా, గోదావరి సంగమం ఈ రోజు కేసీఆర్ వల్ల సాధ్యమైంది. ఖమ్మం రైతాంగానికి నీరు సరఫరా అవుతున్నది’ అని పేర్కొన్నారు.

**మహిళా సంఘాలకు లక్ష కోట్ల రుణాలిచ్చినం :** బీఆర్ఎస్ పాలనలో మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల రుణాలిచ్చినట్టు హరీశ్ స్పష్టంచేశారు. ఒక 2022–23లోనే రూ.13 వేల కోట్లు ఇచ్చినట్టు చెప్పారు. ‘మేం అధికారంలోకి వచ్చే నాటికి అప్పటి కాంగ్రెస్ రూ. 2 నుంచి 3 వేల కోట్లు మాత్రమే ఇచ్చింది. బీఆర్ఎస్ ప్రభుత్వం సెర్ప్, మెప్మా, స్త్రీనిధి ద్వారా మొత్తం లక్ష కోట్ల రుణాలిచ్చినం. మీకు చేతనైతే రూ.2 లక్షల కోట్ల రుణాలివ్వండి. అంతేకాని అడిగేవారు లేరనుకొని ఏది పడితే అది మాట్లాడితే కుదరదు. నేను చెప్పింది తప్పయితే అసెంబ్లీలో చర్చ పెట్టు. ఏ ఏడాది ఎంత ఇచ్చినమో లెకలతో సహా చెప్తా. నేను ఆర్థిక మంత్రిగా పని చేసిన. పచ్చి అబద్ధం మాట్లాడుతున్నవు.. ఇదేం చిల్లర రాజకీయం?’ అని హరీశ్ నిప్పులు

# 39 సార్లు కాకుంటే 99 సార్లైనా పోతాం తప్పేంటి?

భూసేకరణ రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నప్పుడు కేంద్ర అధికారులుకానీ, మంత్రులుకానీ రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించి చర్చించాలి కదా అని నిలదీశారు. కేంద్ర మంత్రులు హైదరాబాద్ వచ్చి సమీక్షలు పెడితే కూడా ఎందుకు కిషన్ రెడ్డి హాజరు కావడంలేదని నిలదీశారు. మాజీ సీఎం కేసీఆర్ బాధపడతాడనే కిషన్ రెడ్డి రాలేదా ? అని నిలదీశారు. హైదరాబాద్‌లో జరుగుతున్న అభివృద్ధినే అన్ని ప్రాంతాలకు విస్తరించాలని తాము భావిస్తున్నామని పేర్కొన్నారు.

**కేసీఆర్‌ను బండకేసి కొట్టి అధికారంలోకి వచ్చా :** తాము కులగణన చేసినందునే ఇతర పార్టీలు సైతం సామాజిక సమతుల్యత పాటించాల్సి వచ్చిందని సీఎం పేర్కొన్నారు. తాము 39 సార్లు కాకుంటే 99 సార్లు పోతాం ఢిల్లీకి పోతాం తప్పేంటని ప్రశ్నించారు. రాష్ట్రానికి నిధులు రాకూడదని బీఆర్ఎస్ చూస్తోందని ఆరోపించారు. సందర్భం వచ్చినప్పుడు తాము ఢిల్లీలో ధర్నా చేస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్?పై విమర్శలు చేయడానికి ప్రత్యేక హెూదా ఎందుకని ప్రశ్నించిన సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి స్థాయిలో తాను సరిపోనా అని నిలదీశారు. తాను పీసీసీ అధ్యక్షుడుగా కేసీఆర్?ను బండకేసి కొట్టి అధికారంలోకి వచ్చానని స్పష్టం చేశారు.

**ఏపీతో సమస్య వచ్చేది కాదు :** బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.7.11 లక్షల కోట్లు మొత్తానికి నెలకు రూ.6500 కోట్లు అప్పులు కడుతున్నామన్నారు. రెండో పంట సాగు అంచనాకు మించి 55లక్షల హెక్టర్లలో సాగు అయ్యినట్లు వివరించిన సీఎం అందుకే అక్కడక్కడ నీటి కొరత ఏర్పడిందన్నారు. మేడిగడ్డ నీరు లేకుండానే అత్యధికంగా పంట సాగు చేసామన్న ఆయన తాను చెప్పేది అంతా అధికారిక లెక్కనేనని వివరణ ఇచ్చారు. పదేండ్లు కాలంలో కట్టాల్సిన ప్రాజెక్టులు కట్టి ఉంటే ఇప్పుడు ఏపీతో సమస్య వచ్చేది కాదని వ్యాఖ్యానించారు.మంద కృష్ణ మాదిగ అంటే తనకు గౌరవమే కానీ బీజేపీ నాయకుడిలా ఆయన మాట్లాడితే ఎలా అని నిలదీశారు. గతంలో ఎప్పుడో ఇచ్చిన నోటిఫికేషన్లకు ఇప్పటి ఎస్సీ వర్గీకరణ వర్తించదని, ఏదైనా చెయ్యాలని చూస్తే న్యాయపరమైన చిక్కులు ఎదురవుతాయని వివరించారు. తాను

# అమరావతిలో 13 సంస్థలకు భూ కేటాయింపులు రద్దు



భూ కేటాయింపులను కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేసింది. మరో 13 సంస్థలకు మాత్రం కేటాయించిన భూములను రద్దు చేస్తున్నట్లు సబ్ కమిటీ పేర్కొంది. రెండు సంస్థలకు కేటాయించిన భూముల లోకేషన్ మార్చామని తెలిపారు. మరో 16 సంస్థలకు కేటాయించిన భూముల లోకేషన్ మార్పు, విస్తరణపై నిర్ణయం తీసుకున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. 13 సంస్థలకు కేటాయించిన భూముల రద్దుకు నిర్ణయించామని అన్నారు.భేటీ అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ అమరావతిలో నిర్మాణాలు చేపట్టాలని ఆసక్తి ఉన్న ప్రతి కంపెనీకి భూములు కేటాయిస్తామని చెప్పారు. అయితే గతంలో కంపెనీలు ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పటి వరకూ ప్రారంభించని కారణంగా 13 సంస్థలకు కేటాయించిన భూములను రద్దు చేస్తున్నామన్నారు. అమరావతికి లక్షల కోట్లు అవసరం లేదని, సీఆర్డీఏ అభివృద్ధి చేసిన ప్లాట్లు విక్రయించి రాజధానిని నిర్మిస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.గత ప్రభుత్వం కక్ష సాధింపుతో రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడి రాజధానిని పక్కన పడేసిందని నారాయణ విమర్శించారు. అనేక న్యాయపరమైన సమస్యలు పరిష్కరించడానికి 8 నెలల కాలం పట్టిందన్నారు.48 వేల కోట్ల పనులకు టెండర్లు పిలిచి ఇప్పటికే ఎంపిక చేసామని తెలిపారు. రెండు మూడు రోజుల్లో అగ్రిమెంట్లు చేసుకున్న తర్వాత ఆయా సంస్థలు పనులు ప్రారంభిస్తాయి.ఎన్నికల కోడ్ ఉండటంతో టెండర్ల ప్రక్రియ ఆలస్యం అయిందన్నారు. భూముల కేటాయింపులో గతంలో ఉన్న పాలసీనే కొనసాగిస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు.మరో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాజధాని కోసం ప్రజల సొమ్ము ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టడం లేదని తెలిపారు.భూముల అమ్మకాలతో మాత్రమే అమరావతి నిర్మాణం జరుగుతుందన్నారు. ఖజానాపై భారం లేకుండా సీఎం చంద్రబాబు మంచి మోడల్ డిజైన్ చేసారన్నారు. గతంలో జగన్ లక్ష కోట్లు కావాలన్నారు..కానీ లక్ష కోట్లు పెట్టకుండానే రాజధాని నిర్మిస్తున్నామని తెలిపారు.

# ఇక రాహుల్ మార్క్

**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీ అంటే అంతర్గత ప్రజాస్వామ్యానికి పెట్టింది పేరు. నాయకులు ఎవరికి వారు తమ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతుంటారు. స్వేచ్ఛ ఉంది కదా అని తమకు అనుగుణంగా మలుచుకుంటూ పార్టీ లైన్ దాటుతుండే వారు. ఈ స్వేచ్ఛతో పార్టీ కి వచ్చే తిప్పలు అన్ని ఇన్ని కావు.. ఆ క్రమంలో ఇటీవలే సీఎం రేవంత్‌రెడ్డి మంచిని మైక్ లో చెప్పండి. మహా సముద్రం లాంటి పార్టీ.. ఏ రాజకీయ పార్టీలో లేని స్వేచ్ఛ కాంగ్రెస్ పార్టీ లో ఉంటుంది. సొంత పార్టీ నేతల్నే స్థాయీ బేధం లేకుండా టార్గెట్ చేస్తుంటారు నాయకులు.. మరే పార్టీలో అలా ఉండదు.. తమ పార్టీలో ఉన్న అంతర్గత ప్రజాస్వామ్యం గురించి ఆ పార్టీ నాయకులు కూడా గొప్పగా చెప్పుకుంటారు. అయితే నాయకులకు అంత స్వేచ్ఛ వల్ల అనేకసార్లు మిస్ ఫైర్ అయిన సందర్భాలు ఉన్నాయి. అందుకే ఆ పరిస్థితికి బ్రేక్ వేసేందుకు రెడీ అయ్యారంట తెలంగాణ నూతన ఏఐసిసి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్. అందులో భాగంగా రాగానే తీన్మార్ మల్లన్నపై సస్పెన్షన్ వేటుతో తన మార్క్ చూపించారనే చర్చ జరుగుతోంది. మార్క్ చూపించడమే కాదు అది కంటిన్యూ అవుతుందనే సంకేతాలు కూడా ఇస్తున్నారంట.పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడినా, పార్టీ ఇంటర్నల్ విషయాలు బయట మాట్లాడినా చర్యలు తప్పవనే ఇండికేషన్ ఇవ్వకనే ఇచ్చారు నటరాజన్.. పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకొని కులగణ సర్వే చేసింది. ఈ సర్వేని ఉద్దేశించి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తప్పుపడుతూ.. తన సొంత యూట్యూబ్ ఛానల్‌లో ఆ సర్వే నివేదికను తగల పెడుతూ అసభ్యకరంగా మాట్లాడారు. దాంతో ఆయనకు పార్టీ షోకాజ్ నోటీసు లు ఇచ్చింది. దానికి మల్లన్న వివరణ ఇవ్వలేదు. దాంతో పార్టీ చాలా రోజులు తీన్మార్ మల్లన్న పై వేటు వేయడానికి ఆలోచించింది. అయితే మీనాక్షి నటరాజన్



వచ్చిన వెంటనే ఈ ఇష్యూపై రియాక్ట్ అయి.. తీన్మార్ మల్లన్నను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దీంతో కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యాన్ని అనుభవిస్తూ ఇష్టానుసారం వ్యవహరించే నేతలు ఒక్కసారిగా అలెర్ట్ అవుతున్నారంట.మరోవైపు పార్టీ సీనియర్ నేత వీహెచ్ సైతం తన నివాసం లో రాజకీయ పార్టీ లకు అతీతంగా మున్నూరు కాపు సామజికవర్గానికి చెందిన నేతలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో అఖిలపక్ష కమిటీ వేయడంతో పాటు మున్నూరు కాపులకు కాంగ్రెస్‌లో ప్రాధాన్యత తగ్గిందని కామెంట్లు చేశారు. అలాగే కులగణనపై మీటింగులో పాల్గొన్న ప్రతిపక్ష నేతలు నెగిటివ్‌గా మాట్లాడారు. తమ బలం చూపించుకోడానికి పార్టీ కతీతంగా ఒక సభ పెట్టాలనే నిర్ణయం తీసుకున్నారుబీఆర్ఎస్, బీజేపీ మున్నూరు కాపు నేతలు కూడా పాల్గొన్న ఈ మీటింగులో ఆ వర్గానికి మంత్రి వర్గంలో చోటు దక్కక పోవడంపై విమర్శలు గుప్పించారు. కులగణనలో మున్నూరు కాపుల జనాభా సంఖ్యను తక్కువగా పేర్కొన్నారని ఎత్తి చూపించారు. ఆ మీటింగ్ వ్యవహారం తెలుసుకున్న మీనాక్షి నటరాజన్ వీహెచ్‌తో పాటు అందులో పాల్గొన్న కాంగ్రెస్ నేతలపై సీరియస్ అయ్యారంట. పార్టీలో సీనియర్ నాయకులు అలా ఇంట్లో అన్ని పార్టీ ల నేతలతో సమావేశమై.. కులగణలపై , కాంగ్రెస్ పార్టీ లో మున్నూరు కాపులకు ప్రాధాన్యత గురించి చర్చించడం ఏంటని సీరియస్ అయ్యారంట. దానికి సంబంధించి వి.హనుమంతరావుని గాంధీ భవన్ కి పిలిపించి మందలించారన్న టాక్ వినిపిస్తోంది.అదలా ఉంటే సిఎం రేవంత్ రెడ్డి సైతం మంచి మైక్‌లో చెప్పాలని.. చెడు చెవిలో చెప్పాలని విస్తృత స్థాయి సమావేశంలో పేర్కొన్నారు. బహిరంగంగా పార్టీ లైన్ మాట్లాడితే సహించేది లేదని ఆయన ఇచ్చిన ఆ ఇండికేషన్ హాట్ టాపిక్‌గా మారింది. సీఎం అలా చెప్పడం.. మీనాక్షి నటరాజన్ పార్టీ లైన్ దాట్టొదు అని, ఎవరి పని వారు చేయాలని క్లియర్‌గా స్పష్టం చేయడం. దానికి తగ్గట్లే రాగానే తీన్మార్ మల్లన్నపై వేటు పడటంతో కాంగ్రెస్ నేతలు అలర్ట్ అవుతున్నారంట. సీనియర్ నాయకుడు వీహెచ్ మీటింగ్ పై ఆమె సీరియస్ అవ్వడంతో.. ఇక ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే పార్టీలో తమ పప్పులు ఉడకవని నాయకులు గుసగుసలాడుకుంటున్నారు. ఏది ఏమైనా తెలంగాణ కాంగ్రెస్‌కి మంచి రోజులు వచ్చాయని, అందరికీ క్రమశిక్షణ అలవడుతుందని సీనియర్లు ఆనందపడిపోతున్నారు.

# అడ్డగోలుగా ఎర్రమట్టి తవ్వకాలు

**వరంగల్ :** ఊరికి చెరువులు ఎంతో ఉపయోగకరమని భావించిన పెద్దల ఆశయాలకు భంగం కలిగించే రీతిలో చెరువులలోని మట్టి, ఎర్రమట్టి, మొరం దందా కొనసాగుతోంది. చెరువులలో మట్టి పూడిక తీయడానికి జిల్లా అధికార యంత్రాంగం నుంచి అనుమతులు తీసుకొని, మార్గదర్శకాల మేరకు మాత్రమే మట్టి తవ్వకాలు చేపట్టాలని నియమ నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని స్థానికంగా ఉన్న సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల పల్లె ప్రజానీకానికి తీరని శాపంగా మారుతుంది.సమాజానికి విఘాతం కలిగించే సందర్భం ఏదైనప్పటికీ, కట్టడి చేయాల్సిన పోలీస్ యంత్రాంగం, పంచాయతీరాజ్ శాఖలు కల్లుండి కబోది లాగా వ్యవహరిస్తున్నాయని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లో నిత్యం మట్టి, ఎర్ర, మొరం దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా నిరాటకంగా సాగుతుంది.తాజాగా మండలంలోని ఆదివారం పేట గ్రామపంచాయతీ కి చెందిన ఎర్ర చెరువులో మట్టి, ఎర్రమట్టి, మొరం తవ్వకాలను చేపడుతున్నారు. మండలంలోని ధన్వాడ జాధరావు పేట రోడ్డు పనులు చేస్తున్న పీడీఆర్ సంస్థ ఈ చెరువు నుండి మట్టి తరలిస్తోంది. ఉదయం సాయం సంధ్య వేళలో గత నెల రోజుల నుండి ఇష్టారీతిన మట్టి తరలింపు జరుగుతోందని గ్రామస్తులు తెలిపారు. రహదారుల నిర్మాణానికి ఇరు ప్రక్కల సైడ్ బర్మలను ఏర్పాటు చేయడానికి మట్టి అవసరం ఏర్పడుతుండగా, సదరు కాంట్రాక్టర్లు అందుబాటులో గల అడవుల్లో లేదా చెరువుల్లో మట్టిని తరలించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెరువుల్లోని మట్టిని తవ్వడానికి ముందస్తు అనుమతులు తప్పనిసరి.చెరువు పరిస్థితుల నేపథ్యంలో పూడిక మట్టి లాగా తీయడానికి మాత్రమే అవకాశాలు ఉండగా, అందుకు విరుద్ధంగా జెసిబి ప్రొక్లైన్ల ద్వారా గోతుల మాదిరిగా తవ్వుతూ, భారీ టిప్పర్ల ద్వారా మట్టి తరలింపు జరుగుతోంది. చెరువులో మట్టి తీయడానికి మూడు నాలుగు ఫీట్ల లోతుతో సమాంతరంగా మట్టి తవ్వకాలు చేపట్టాలని మార్గదర్శకాలు పేర్కొంటుండగా, వాటిని



క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన పంచాయతీ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు పత్తా లేకుండా పోవడంతో మోరం దందా నిర్వాహకులకు ఆడింది ఆట.. పాడింది పాటగా సాగుతోంది.కాంట్రాక్టర్లు మట్టి తవ్వకాలు చేపడితే ప్రభుత్వానికి రాయల్టీ రూపేనా పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. కానీ ఇవేమీ పట్టనట్లుగా అడ్డు అదుపు లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులతో పాటు కాంట్రాక్టర్లు సైతం మట్టి తరలింపు యదేచ్ఛగా కొనసాగుతోంది. ప్రజా అవసరాలకు భిన్నంగా కొనసాగుతున్న కార్యకలాపాలను అదుపు చేయాల్సిన పోలీసు యంత్రాంగం చోద్యం చూస్తూ మిన్నుకుండి పోతుందా అని పలువురు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు.చెరువులలో పెద్దపెద్ద గోతులు ఏర్పడడం వల్ల వర్షాకాలంలోని నీరు గుంతలలో నిలువ ఉండి, చెరువు కింది ఆయకట్టుకు ప్రయోజనం లేకుండా పోతుందని రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తూము మత్తడి ద్వారా నీటి సరఫరా కావాల్సిన అవసరం ఉందని రైతులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనప్పటికీ చెరువులలో ఏర్పడిన నూతుల మాదిరిగా తలపిస్తున్న గోతుల వల్ల రాబోయే రోజుల్లో నీటి నిల్వలు ఉన్నప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికంగా ఉన్నాయి.నీటి గుంతలలో పడి చిన్నారులు, చెరువులో చేపలు పట్టడానికి వెళ్లిన జాలర్లు, పశువులు ప్రమాదాలు ఎదుర్కొన్న సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం సంబంధిత శాఖలు చెరువులలో మట్టి, ఎర్ర మట్టి, మొరం దందాలను నిలువరించాలని ప్రజలు కోరుతున్నారు.చెరువులలో మట్టి తవ్వకాల వల్ల మున్ముందు ప్రమాదాలు సంభవించకుండా, భవిష్యత్తు ప్రణాళికలను రూపొందించాలని, అందుకు అనుగుణంగా నిరంతరం సదరు శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేసి, ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# పోసాని స్టేషన్ టూర్...

**కడప :** వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేనా అధినేత పవన్ కళ్యాణ్ మీద తీవ్ర అభ్యంతర పదజాలంతో విమర్శలు గుప్పించిన పోసాని కృష్ణమురళీ.. పోలీసు స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. ఒక కేసులో అరెస్టై రిమాండా ముగిసిన వెంటనే.. మరో కేసులో అరెస్టుకు రంగం సిద్ధమవుతోంది. ఒక కేసులో బయటకు వచ్చే లోగానే.. అటునుంచి అటే మరో కేసులో విచారణ పేరుతో పోలీసులు పట్టుకుపోతున్నారు. ప్రశాంతంగా సినిమా పరిశ్రమలో ఉన్న పోసాని.. తన నోటికి పని చెప్పడంతో ఇప్పుడీ పరిస్థితి కొని తెచ్చు?కున్నారు అంటున్నారు.. ఆయన సన్నిహితులు. ఇన్నాళ్టికి కానీ, అసలు రాజకీయాలు అంటే ఎలా ఉంటాయి, వాటి ప్రభావం ఏ తీరుగా ఉంటాయో తెలిసొచ్చేలా చేస్తున్నారు. కాగా.. ఈ మధ్య కడపలోని మొబైల్ కోర్టు పోసానికి బెయిల్ మంజూరు చేసింది. అయినా.. ఆయన కోర్టులు, స్టేషన్ల చుట్టూనే తిరిగుతున్నారు. అందుకు కారణమేంటి. ఎన్నాళ్లు పోసాని కేసుల ఊబి నుంచి బయటపడే అవకాశాలు లేవు అనే చర్చ రాష్ట్రంలో తీవ్రంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే పోసానిపై రాష్ట్రంలో నమోదైన వివిధ కేసులు.. పోసాని బయటకు రాకపోవడాని కారణాల్ని తెలుసుకుందాం.ఆలోచనకు తోచిందే మాట, నోటికి వచ్చిందే విమర్శ అన్నట్లు వైసీపీ హయాంలో ప్రెస్మీట్లల్లో తీవ్రమైన అభ్యంతర, వివాదాస్పద వ్యాఖ్యాలు చేసిన పోసాని కృష్ణమురళీపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాలో కేసులు నమోదవుతున్నాయి. వీటిలో ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలు, వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలం ఉపయోగించడం వంటి కారణాలతో నమోదైన కేసులే అధికం. ఏఏ జిల్లాల్లో కేసులు నమోదు చేశారు అంటే..

కడప జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లల్లో పోసాని కృష్ణ మురళీపై పోలీసు కేసు నమోదైంది. పవన్ కల్యాణ్, నారా లోకేశ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బీసీ సెల్, ఎస్సీ సెల్ నేతలు ఫిర్యాదు చేయడంతో.. పోలీసులు కేసు నమోదు చేశారు. తూర్పు గోదావరి జిల్లాలోని రాజమహేంద్రవరం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో జనసేన నాయకులు ఫిర్యాదు చేశారు. పోసాని పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదు చేశారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరు పోలీస్ స్టేషన్‌లోనూ ఇలాంటి కేసే నమోదైంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదు చేశారు. ఇలాగే.. శ్రీకాకుళం జిల్లా పాతపట్నం పోలీస్ స్టేషన్లో, కృష్ణా జిల్లా గుడివాడ పోలీస్ స్టేషన్ పరిధిలో, అనంతపురం జిల్లాలో ఇలా.. రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరి చివరి నాటికి దాదాపు 50కి పైగా పోలీసు కేసులు నమోదైయ్యాయి. ఇవ్వన్నీ.. ఆయన చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు, మాటలపైనే నమోదైయ్యాయి.పోసానిపై నమోదైన కేసుల్లో చాలా వరకు భారతీయ న్యాయ స్మృతి (ఃఔా) 2023 లోని వివిధ సెక్షన్లు కింద కేసులు పెట్టారు. వాటిలో.. వ్యక్తిగత అవమానం చేయడం(సెక్షన్ 323), ఇతరుల గౌరవాన్ని హననం చేయడం లేదా తప్పుడు ఆరోపణలు చేయడం(సెక్షన్ 499), ఉద్దేశపూర్వకంగా అవమానించడం ద్వారా శాంతి భంగం చేయడానికి ప్రేరేపించడం(సెక్షన్ 504), ఇతరులను బెదిరించడం లేదా హాని చేయాలని బెదిరించడం( సెక్షన్ 506), గోప్యంగా లేదా గుర్తు తెలియని విధంగా బెదిరింపులు పంపించడం(సెక్షన్ 507), మహిళల వినయం అవమానపరిచే చర్యలు(సెక్షన్ 509) వంటి సెక్షన్లను జోడించారు.సినీ నటుడు, వైఎస్ఆర్సీపీ నాయకుడు పోసాని కృష్ణమురళీపై ఏపీలోని అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో తొలిసారిగా 2025 ఫిబ్రవరి 24న అరెస్టు చేశారు. హైదరాబాద్ లోని ఆయన నివాసంలో పోసానిని అరెస్టు చేసిన పోలీసులు.. రైల్వే కోడూరులో విచారించి, అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం కోర్టులో హాజరుపరిచగా.. 14 రోజుల రిమాండ్ విధించడంతో.. రాజం పేట సబ్ జైలుకు తరలించారు. అప్పటి నుంచి ఏపీ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పోలీసు కేసులు నమోదవుతూనే ఉన్నాయి.పోసానికి అన్నమయ్య జిల్లాలోని ఓబులాపురంలో నమోదైన కేసులో బెయిల్ మంజూరు అయ్యింది. కానీ.. రాష్ట్రంలోని మిగతా కేసుల్లో ఆయపై నమోదైన కేసుల కారణంగా.. ఇంకా విడుదల సాధ్యం కాలేదు. తాజాగా.. పోసాని కృష్ణ మురళీపై విజయవాడలోని ఓ పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా.. కర్నూలు జిల్లా జైలు నుంచి పీడీ వారెంట్ పై విజయవాడకు

## ఫ్రాడ్ అంటూనే ఫ్రాడ్‌లో ముంచేస్తున్నారు...

హైదరాబాద్ : హైదరాబాద్‌లో మరో అతిపెద్ద స్కాం వెలుగులోకి వచ్చింది. ఇప్పటికే మార్కెట్‌లో పెద్ద పెద్ద కుంభకోణాలు వెలుగులోకి వస్తుండగా.. ఇప్పుడు మరో కొత్త స్కాం బయటపడింది. అందులోనూ పూటకో సైబర్ మోసం వెలుగులోకి వస్తూ.. జనాలను గజగజా వణికిస్తున్నాయి. అమాయకులను బురిడీ కొట్టిస్తూ ఖాతాలు ఖాళీ చేస్తున్న సైబర్ నేరగాళ్లను కట్టడి చేసేందుకు పోలీసులు ఎంత ప్రయత్నిస్తున్నా.. కొత్త కొత్త రూపాల్లో దోపిడీలకు పాల్పడుతూ సవాళ్లు విసురుతూనే ఉన్నారు. మోసం జరుగుతుంది అని తెలుసుకునేలోపే.. జరగాల్సిన నష్టం అప్పటికే జరిగిపోతుండటంతో.. లబోదిబోమంటూ గుండెలు బాదుకోవటమే బాధితుల వంతవుతోంది. ఈ నేపథ్యంలో.. నగరంలో కొత్త స్కాం వెలుగులోకి వచ్చింది.అమెరికాకు చెందిన 'పే పాల్' యాప్ వినియోగిస్తున్న కస్టమర్ల డేటాను చోరీ చేస్తున్న ముఠా గుట్టు రట్టయింది. విదేశాల్లో ఉంటున్న కస్టమర్లే టార్గెట్‌గా ఈ కుంభకోణానికి తెరతీసినట్టు పోలీసులు గుర్తించారు. దీంతో పాటు.. హ్యాక్ అయిన బ్యాంకు ఖాతాలను సరిచేస్తామంటూ కస్టమర్లను నమ్మించి.. బ్యాంకు అకౌంట్, డెబిట్, క్రెడిక్ కార్డుల వివరాలు సేకరించి ఖాతాల్లో నగదు కాజేస్తున్నట్టు గుర్తించారు. ఈ కాల్ సెంటర్ మీద.. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో సోదాలు చేసి సుమారు 63 మందిని అదుపులోకి తీసుకుంది. అలాగే, భారీగా కంప్యూటర్లు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుంది.

హైటెక్ సిటీలోని పత్రికా నగర్ వేదికగా సైబర్ నేరాలకు పాల్పడుతున్న ముఠా ఆగడాల గురించి.. సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు వెల్లడించారు. ఈ స్కాంలో భాగంగా ఇప్పటివరకు 63 మంది సైబర్ నేరగాళ్లను అదుపులోకి తీసుకున్నామని పేర్కొన్నారు. నిందితుల్లో ఎక్కువ మంది ఈశాన్య దేశాలకు చెందిన వాళ్లే ఉన్నారని తెలిపారు. అమెరికాకి చెందిన పే పాల్ అనే యాప్ ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని.. అధునాతన సాఫ్ట్ వేర్లు (ఐబీమ్, ఎక్స్ లైట్) ఉపయోగించి మోసాలకు పాల్పడుతున్నట్టు వివరించారు.విదేశాల్లో ఉన్న కస్టమర్లనే లక్ష్యంగా చేసుకుని ఫిషింగ్ మెయిల్స్ పంపుతున్నారని... ఫ్రాడ్ ప్రివెన్షన్ టీమ్ అని చెప్పుకుంటూ కాల్స్ చేస్తున్నారని అధికారులు తెలిపారు. 63 మంది నిందితుల్లో 22 మంది అమ్మాయిలు ఉన్నట్టు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఉద్యోగాల పేరుతో ప్రకటనలు ఇచ్చి వీళ్లను రిక్రూట్ చేసుకున్నారని చెప్పుకొచ్చారు. కాల్ సెంటర్‌లో ఉద్యోగాల పేరుతో వీరిని నియమించుకున్నట్టు తెలిపారు. ఎలా సైబర్ నేరాలకు పాల్పడాలో కూడా శిక్షణ ఇచ్చారని తెలిపారు. ఒక్కొకరికి రూ. 30 వేల జీతం కూడా ఇచ్చారని అధికారులు వివరించారు. ఎక్సిటో సొల్యూషన్స్ ఎండీ చందా మనస్విని కూడా అరెస్ట్ చేసినట్టు అధికారులు ప్రకటించారు. నెట్‌వర్క్‌ను ఆపరేట్ చేస్తున్న జాదు భాయ్, రాహుల్ అలియాస్ ప్రతిక్‌ను కూడా అదుపులోకి తీసుకున్నామని చెప్పుకొచ్చారు. నిందితుల నుంచి 52 మొబైల్ ఫోన్స్, 63 ల్యాప్ టాప్స్, 27 ఐడీ కార్డ్స్ స్వాధీనం చేసుకున్నామని అధికారులు తెలిపారు.

## హోళి నుంచి అమరావతి పనులు...

**అమరావతి :** అమరావతి రాజధానినిర్మాణానికి సంబంధించి కీలక పరిణామం. పనుల ప్రారంభానికి సంబంధించి ప్రభుత్వం ముహూర్తం సిద్ధం చేసింది. ఈనెల 12 నుంచి 15 మధ్య రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఖచ్చితమైన ముహూర్తాన్ని ఎంపిక చేయనున్నారు. ఈ మేరకు మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. దీంతో అమరావతి రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరిగే పరిస్థితి కనిపిస్తోంది. గత అనుభవాల దృష్ట్యా మూడు సంవత్సరాల్లో పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక వ్యూహాన్ని రూపొందించింది. అన్ని విధాలా అమరావతి రాజధానిని అందుబాటులోకి తేవాలన్నది సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్రణాళిక.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి రాజధాని విషయంలో కదలిక వచ్చింది. 2014లో టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతి రాజధాని ఎంపిక జరిగింది. అందరి ఆమోదంతో ఏకాభిప్రాయంతో అమరావతిని ఎంపిక చేశారు. రాజధాని నిర్మాణ పనులు కూడా ప్రారంభం అయ్యాయి. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీన్ మారింది. అమరావతి రాజధాని స్థానంలో మూడు రాజధానుల అంశం తెరపైకి వచ్చింది. అయితే మూడు రాజధానుల నిర్మాణం పూర్తి చేయడంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయింది. ఇప్పుడు మళ్లీ కూటమి అధికారంలోకి రావడంతో అమరావతి రాజధానిని శరవేగంగా పూర్తి చేయాలని సంకల్పంగా పెట్టుకుంది.కేంద్ర ప్రభుత్వం సైతం అమరావతి రాజధాని నిర్మాణానికి అన్ని విధాల సహకారం అందిస్తోంది. ఇప్పటికే 15 వేల కోట్ల రూపాయల సాయం ప్రకటించింది. మరోవైపు వివిధ సంస్థల ద్వారా పెట్టుబడి సేకరణ కూడా జరిగింది. అమరావతి రాజధాని నిర్మాణానికి దాదాపు 40 వేల కోట్ల రూపాయలు సమీకరించింది కూటమి ప్రభుత్వం. మరోవైపు వివిధ సంస్థలు సైతం తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు ముందుకు వచ్చాయి. ఒకవైపు ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం.. ఇంకోవైపు ప్రైవేటు సంస్థల భవనాల నిర్మాణం కూడా ప్రారంభం కానుంది. గత అనుభవాల దృష్ట్యా 2028 నాటికి అమరావతి రాజధాని నిర్మాణం పూర్తి చేయాలని బలమైన సంకల్పంతో ముందుకు అడుగు వేస్తోంది రాష్ట్ర ప్రభుత్వం.2029 లో ఎన్నికలు జరగనున్నాయి. ఆ సమయానికి రాజధాని నిర్మాణం పూర్తి చేయాలన్నది కూటమి ప్రభుత్వం లక్ష్యం. తద్వారా రాజధాని నిర్మాణం పూర్తి చేశామని.. తమను ఆశీర్వదించాలని ప్రజల వద్దకు వెళ్లేందుకు కూటమి ఆలోచనగా తెలుస్తోంది. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ అమరావతి రాజధాని నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నారు. తమ సొంత శాఖ కంటే రాజధాని నిర్మాణానికి ఆయన అత్యంత ప్రాధాన్యమిస్తున్నారు. విలువైన సమయాన్ని కేటాయిస్తున్నారు.

## 2029 కోసం ప్రణాళిక...

ఏపీ సీఎం చంద్రబాబు మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకే ప్రజల్లోకి బలంగా వెళ్లాలని నిర్ణయించారు. అయితే అది బిజెపి, జనసేన లతో స్ట్రాంగ్ బంధానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. ముఖ్యంగా ప్రధాని మోదీ జపం పఠిస్తున్నారు. దీనికి కారణాలు లేకపోలేదు. చంద్రబాబు ఎక్కువగా సేఫ్ జోన్ చూస్తుంటారు. సేఫ్ గేమ్ ఆడేందుకు ప్రయత్నిస్తారు. ఎన్నికల సమయంలో లాభనష్టాలు బేరీజు వేసుకొని అడుగులు వేస్తుంటారు. అందుకే 2024లో హిట్ అయిన కాంబినేషన్ కొనసాగాలని కోరుకుంటున్నారు. మూడు పార్టీల కలయిక సూపర్ హిట్ కావడంతోనే చంద్రబాబు.. 2029 లోను ఇదే రిపీట్ చేయాలని భావిస్తున్నారు.2018లో ఎన్డీఏనుంచి బయటకు వచ్చిన చంద్రబాబు మూల్యం చెల్లించుకున్నారు. మోడీ ఆగ్రహానికి గురై అధికారానికి దూరమయ్యారు. గత ఐదేళ్లలో రాజకీయంగా ఇబ్బంది పడ్డారు. అందుకే మళ్ళీ అలాంటి తప్పు చేయకూడదని భావిస్తున్నారు. అందుకే జాతీయస్థాయిలో ప్రధాని మోదీని అనుసరిస్తున్నారు. వాస్తవానికి మోడీ చంద్రబాబు కంటే జూనియర్. ఈ విషయాన్ని చంద్రబాబు చాలా సార్లు చెప్పుకొచ్చారు కూడా. అయితే ఇప్పుడున్న రాష్ట్ర రాజకీయ సంక్లిష్ట పరిస్థితి దృష్ట్యా కేంద్రంతో ముందుకెళ్లాల్సిన అనివార్య పరిస్థితి చంద్రబాబుకి ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వాన్ని ఏ విషయంలో కూడా చంద్రబాబు ప్రశ్నించడం లేదు. వీలైనంతవరకు విధేయత ప్రదర్శిస్తూ వస్తున్నారు. హిందీని రాష్ట్రాల మీద రుద్దేందుకు కేంద్రం ప్రయత్నిస్తుండడం పై విపక్షాలు ఆగ్రహంతో ఉన్నాయి. మరోవైపు జనాభా ప్రాతిపదికన డీ లిమిటేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం అవుతోంది. అయితే ఎన్డీఏలో కీలక భాగస్వామిగా ఉన్న చంద్రబాబు ఈ విషయంలో నోరు మెదపడం లేదు.ఏపీలో పవన్ కళ్యాణ్ విషయంలో చంద్రబాబు ఎన్నడూ చూపని రాజకీయ ఉదారత చూపిస్తున్నారు. పవన్ కళ్యాణ్ కు ఏపీ డిప్యూటీ సీఎం పదవి ఇచ్చారు. ఏపీలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయన ఫోటో పెట్టించారు. నాగబాబును ఎమ్మెల్సీ చేసి మంత్రిగా అవకాశం ఇస్తున్నారు. అయితే ఇక్కడే ఒక రకమైన పరిస్థితి కనిపిస్తోంది. కేంద్రంలో మోదీని, రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ను ప్రాధాన్యం ఇస్తే సరిపోతుందా.. తమ పరిస్థితి ఏంటని టిడిపి శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి. ముఖ్యంగా 21 మంది ఎమ్మెల్యేలు ఉన్న జనసేనకు నాలుగు మంత్రి పదవులు ఇస్తే.. ఏంటనేది ఇప్పుడు ప్రశ్న. ఇంకోవైపు బిజెపి సైతం తమకు మరో మంత్రి పదవి కావాలని కోరుకుంటుంది. అయితే చంద్రబాబుకు ఇవేవీ కనిపించడం లేదు.. ఇవేవీ వినిపించడం లేదు. ఆయన దృష్టి అంత 2029 ఎన్నికలపైనే ఉంది.

## సంపాదకీయం

# తీరని దాహార్తిలో దేశ జనాభా

భూమి మీద వృక్షాలు, జంతువులు మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. ఇది ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపురూపమైన పదార్థం. ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు నీరు ప్రాణాధారం. తొలి జీవిపుట్టుక నీటితోనే జరిగింది. తాగునీరు అరుదైన వస్తువుగా మారింది. గ్రామాల్లో, పట్టణాల్లో నివసించే కోట్లాది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేసే ప్రక్రియ సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నాయి పలు దేశాలు. అధిక జనాభా కలిగిన భారతదేశం కూడా స్వచ్ఛమైన తాగు నీరు అందించలేకపోవడంతో అతిపెద్ద సమస్యగా రూపుదాల్చింది. దేశంలోని 80% జనాభా మంచినీళ్ల రూపంలో విషం తాగుతున్నారు. ఆ విషయాన్ని ఇండియన్ పార్లమెంట్ సాక్షిగా బయటపెట్టారు. దిగ్భ్రాంతి కలిగించేలా రాజ్యసభ చెప్పిన లెక్కల ప్రకారం దాదాపు భారతదేశ జనాభా విషపూరిత మంచినీళ్లు తాగుతున్నారు. అన్ని రాష్ట్రాల్లోని భూగర్భ జలాల్లో విషపూరిత లోహాలు అధికంగా ఉన్నట్లు వెల్లడించింది. దేశజనాభాలో 80 శాతానికి పైగా ప్రజలు భూమినుండి నీటిని పొందుతున్నారు. భూగర్భ జలాల్లో ప్రమాదకర లోహాలు నిర్దేశిత ప్రమాణాన్ని మించి ఉన్న నీళ్లను తాగుతున్నారని జల్‌శక్తి మంత్రిత్వ శాఖ చెబుతోంది. తాగునీటి వనరులు కలుషితమై ఉన్న నివాస ప్రాంతాల సంఖ్యను రాజ్యసభ బయటపెట్టింది. ఆ నివేదిక ప్రకారం 671 ప్రాంతాలు ఫ్లోరైడ్, 814 ప్రాంతాలు ఆర్సెనిక్, 14,079 ప్రాంతాలు ఇనుము, 9,930 ప్రాంతాలు లవణీయత, 517 ప్రాంతాలు నైట్రేట్, 111 ప్రాంతాలు భారీ లోహాలతోఉన్న భూగర్భజలాలు ఉన్నాయని వివరించింది. భూగర్భ జలాల్లోని విషం నగరాల కంటే గ్రామాలలో చాలా తీవ్రంగా ఉంది. గ్రామాల్లో తాగునీటికి ప్రధాన వనరులు. చేతి పంపులు, బావులు, నదులు లేదా చెరువులు. సాధారణంగా గ్రామాల్లో ఈ నీటిని శుభ్రం చేయడానికి మార్గంలేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు విషపూరితమైన నీటిని తాగాల్సి వస్తోందని రాజ్యసభ వెల్లడించింది. ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్‌ను ఆగస్టు 2019లో ప్రారంభించినట్లు లోక్‌సభకు తెలిపింది. దీని కింద 2024 నాటికి ప్రతి గ్రామీణ ఇంటికి కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేయాలి. కానీ, ప్రభుత్వం ఇచ్చిన డేటా ప్రకారం ఇప్పటివరకు 9.81 కోట్ల కుటుంబాలకు కుళాయి నీటిని సరఫరా చేస్తున్నారు. ఇది కాకుండా, అమృత్ 2.0 పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 2021లో ప్రారంభించింది. దీనికింద వచ్చే 5 సంవత్సరాలలో అంటే 2026 నాటికి అన్ని నగరాలకు కుళాయి నీటిని సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని రాజ్యసభ వేదికగా ప్రభుత్వం చెబుతోంది. నీరు రాష్ట్రానికి సంబంధించిన అంశమని, ప్రజలకు తాగునీరు అందించాల్సిన బాధ్యత రాష్ట్రాలదేనని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు వేదికగా తెలపడం గమనార్హం. అయితే కేంద్ర ప్రభుత్వం కూడా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు అనేక పథకాలు అమలు చేస్తోందని వివరించింది. దేశవ్యాప్తంగా జనాభా తాగుతున్న విషపూరిత మంచి నీళ్ల గురించి రాజ్యసభ వేదికగా కేంద్రం చెప్పిన అంశాలు: 25 రాష్ట్రాల్లోని 209 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో లీటరుకు 0.01 మి.గ్రా కంటే ఎక్కువ ఆర్సెనిక్ ఉంటుంది. 29 రాష్ట్రాల్లోని 491 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో ఐరన్ లీటరుకు 1 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 11 రాష్ట్రాల్లోని 29 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో కాడ్మియం లీటరుకు 0.003 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 16 రాష్ట్రాల్లోని 62 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో క్రోమియం లీటరుకు 0.05 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 18 రాష్ట్రాల్లోని 152 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో యురేనియం లీటరుకు 0.03 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. ఒక వ్యక్తి ప్రతిరోజూ సగటున 3 లీటర్ల నీరు తాగుతాడని సాధారణంగా నమ్ముతారు.అయితే ప్రభుత్వ పత్రాల ప్రకారం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ కనీసం 2 లీటర్ల నీరు తాగాలి. మీరు ప్రతిరోజూ 2 లీటర్ల నీరు తాగితే, కొంత మొత్తంలో విషం శరీరంలోకి ప్రవేశిస్తుంది. భూగర్భ జలాల్లోని ఆర్సెనిక్, ఇనుము, సీసం, కాడ్మియం, క్రోమియం, యురేనియం నిర్దేశిత ప్రమాణం కంటే ఎక్కువగా ఉండటం వల్ల మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అధిక ఆర్సెనిక్ అంటే చర్మవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అధిక ఇనుము అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి నాడీ వ్యవస్థకు సంబంధించిన వ్యాధులను సూచిస్తుంది. నీటిలో అధిక మొత్తంలో సీసం మన నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. అధిక స్థాయి కాడ్మియం మూత్రపిండాల వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక మొత్తంలో క్రోమియం చిన్న ప్రేగులలో వ్యాపించే హైపర్ప్లాసియాకు కారణమవుతుంది, ఇది కణితుల ప్రమాదాన్ని పెంచుతుంది. తాగే నీటిలో యురేనియం అధికంగా ఉండటం వల్ల కిడ్నీవ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మొత్తం మీద విషపూరిత మంచినీళ్లు తాగుతూ దేశజనాభా అనారోగ్యానికి గురవుతున్నారు. ఫలితంగా అనారోగ్య భారత్ దిశగా పాలకులు దేశాన్ని తీసుకెళుతున్న పరిస్థితి నెలకొంది. అరవై శాతం దేశజనాభా నీళ్లు లేక నానాయాతనలు పడుతున్నారని, ప్యూరిఫైడ్ వాటర్ అందక ఏటా దాదాపు రెండు లక్షల మంది చనిపోతున్నారని గతంలో నీతిఆయోగ్ వెల్లడించింది. 2030 నాటికి ఇప్పుడు ఉన్న నీటికి రెండింతల డిమాండ్ అవసరమవుతుందని అంచనా వేసింది. 2030 నాటికి దేశ జనాభాలో 40 శాతం మందికి గొంతు తడుపుకోవడానికి నీళ్లే దొరకని పరిస్థితి వస్తుందని 'కాంపోజిట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ (సిడబ్ల్యుఎంఐ)' రిపోర్ట్ కూడా గతంలో వెల్లడించింది. మూడేళ్ల క్రితం నాటి నివేదిక ప్రకారం నీళ్లకు సంబంధించి దేశం డేంజర్ జోన్‌లో ఉంది. ఈ సంక్షోభం నుంచి బయటపడటానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరింది. యుద్ధప్రాతిపాదికన వాటర్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్‌ను పక్కాగా అమలు చేయాలని సూచించింది. మంచినీళ్లు దొరక్కపోవడంతో చాలా మంది కలుషిత నీళ్లనే తమకు తెలిసిన పద్ధతిలో శుద్ధి చేసుకుని తాగుతున్నారు. దీంతో ప్రతి ఏడాది రెండు లక్షల మంది కలుషిత నీళ్లు తాగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అడుగంటిపోతున్న గ్రౌండ్ వాటర్‌ను సిడబ్ల్యుఎంఐ సీరియస్‌గా తీసుకుంది. గ్రౌండ్ వాటర్‌ను అదే విధంగా వ్యవసాయానికి అవసరమైన నీళ్లను పెంచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది.

## పాత్రలలో మాధవపెద్ది

# స్వరం పరకాయ ప్రవేశం

"వివాహ భోజనంబు వింతైన వంటకంబు, వియ్యాల వారి విందు, ఒహ్హొహ్హొ నాకే ముందు" అనే అలనాటి మల్టీ స్టారర్ చిత్రరాజం మాయా బజార్ చిత్రంలోని పాటను వినని తెలుగు వారుండరంటే అతిశయోక్తి కాదేమో. ఆ పాట గుర్తుకు రాగానే వెను వెంటనే కళ్ళ ముందు కదలాడతూనే రూపం ఎస్వీ రంగారావు ది. ఆ వెంటనే స్ఫురణకు వచ్చేది మాధవపెద్ది గాత్రమే. ఎస్వీఆర్ నటనకు జీవం పోసిన నేపథ్య గాయకుడు మాధవ పెద్ది. అంతేకాదు, దుర్యోధనుడు, రావణుడు, ఘటోత్కచుడు ఇలా ప్రతినాయక పాత్రలకు నేపథ్య గానం ఆయనదే. ఎస్వీరంగారావు, రేలంగి, రమణారెడ్డి లాంటి నాయకే తర నటుల నటనలతో ఆయన గొంతు మమేకం అయింది. మాధవ పెద్దిది సుస్వరం. వివాహ భోజనంబు' అని తిను బండారాల గురించి వర్ణించినా, సరదా సరదా సిగరెట్టు' అని ధూమ పానం అనర్థాల గురించి హెచ్చరిం చినా, అయయో జేబులో డబ్బులు పోయెనే' అంటూ పేకాట గురించి వాపోయినా, భళి భళి భళి భళి' దేవా అంటూ తత్త్వాన్ని బోధించినా, భలేచాన్సులే' అంటూ ఇల్లరికంలో ఉన్న మజాను తెలిపినా, మాధవ పెద్ది సుస్పష్ట స్వరం చెవులలో ఇంపుగా వినిపిస్తుంది. అపస్వరమే తెలియని గాయకుడు మా బాబాయ్' అని మాధవపెద్ది గురించి గాన గంధర్వుడు ఎస్పీ. బాలు అంటుండే వారు. మాధవపెద్ది సత్యం (మార్చి 11, 1922 – డిసెంబర్ 18, 2000) తెలుగు సినిమా నేపథ్య గాయకు డు, రంగస్థల నటుడు. ఈయన తెలుగు, తమిళం, కన్నడ, మళయా ళం, హిందీ, సింహళ భాషలతో సహా దాదాపు అన్ని భారతీయ భాషలలో 7,000 పైగా పాటలు పాడి ప్రసిద్ధి చెందాడు. సత్యం 1922, మార్చి 11 న బాపట్ల సమీపాన బ్రాహ్మణ కోడూరు గ్రామంలో మాధవపెద్ది లక్ష్మీ నరస య్య, సుందరమ్మ దంపతులకు జన్మించాడు. వృత్తిరీత్యా నటుడైన సత్యం చిన్నతనములో ఎనిమిదేళ్ల వయసునుండి రంగస్థల నాటకా లలో నటించేవాడు. తెలుగు రంగ స్థలముపై మల్లాది సూర్య నారాయ ణ నాటక బృందములో సభ్యునిగా హరిశ్చంద్ర నాటకములో నక్షత్రకుని పాత్రను అద్భుతము పోషిస్తూ పేరు తెచ్చుకున్నాడు. ఆయన ప్రతిభను గుర్తించిన చక్రపాణి మాధవపెద్దిని తనతోపాటు మద్రాసు తీసుకువెళ్లి, తను




నాగిరెడ్డితో కలిసి అప్పడే కొత్తగా స్థాపించబడిన విజయా పిక్చర్స్ పతాకము కింద నిర్మిస్తున్న షావుకారు చిత్రములో నటించే అవకాశము కలుగ జేశాడు. ఆయన తొలిసారిగా వెండితెరపై హిందీ, తమిళ ద్విభాషాచిత్రం రామదాసులో కనిపించాడు. ఆ సినిమాకు రెండు భాషల్లోనూ తన పాత్రర పాటలు తనే స్వయంగా పాడాడు. మాధవపెద్ది సత్యం షావుకారు సినిమాతో తెలుగు సినిమా రంగములో అడుగు పెట్టా డు. ఈ సినిమాలో సత్యం ఒక గుడ్డివాని పాత్రపోషించి ఆ పాత్రకు ఉన్న మూడు పాటలు పాడాడు. కొన్ని తెలుగు చిత్రాలలో నటించినా మాధవపెద్ది సత్యం ప్రధానంగా గాయకుడే. ఆయన ఆనాటి ప్రసిద్ధ సంగీత దర్శకులైన సాలూరు రాజేశ్వర రావు, ఘంటసాల వెంకటేశ్వర రావు తదితరు లందరితో పనిచేశాడు. ఎస్వీ రంగారావు, రేలంగి వెంకట రాయ య్య పాటలన్నీ దాదాపు ఆయనే పాడాడు. పౌరాణిక చిత్రాలలో పద్యాలు పాడటములో పేరెన్నిక గన్నాడు. ముఖ్యంగా పిఠాపురం నాగేశ్వరరావు, మాధవపెద్ది సత్యం జోడి కలిసి పాడిన పాటలు తెలుగు వారి నోళ్ళలో ఇప్పటికి నానుతూనే ఉన్నాయి.75 ఏళ్ళ వయసులో కూడా కృష్ణవంశీ తీసిన సింధూరం సినిమాలో సంకురాతిరి పండ గొచ్చెరో పాటపాడి పలువురి ప్రశంసలందు కున్నాడు. ఇలా ఎందఱో నటులకు ఆయన కంఠం అమరి పోయింది. రంగస్థల అనుభవం ఆయన్ని తీర్చిదిద్దింది.పద్యం ఆయన గళంలో వయ్యారా లు ఒలికించు కుంది. పాట ఆయన గొంతులో ఒదిగి పోయింది. పాడు తున్నది పాత్రలేమో, పాత్రదారు లేమో అనిపించేలా పాత్రలలో ఆయన స్వరం పరకాయ ప్రవేశం చేస్తుంది. ఆయన పద్యంలో భావం తొణికిస లాడుతుంది. ఆయన పాటలో రాగం అలవోకగా అమరి పోతుంది. ఆయన కంఠంలో గాంభీర్యం నాట్య మాడుతుంది. ఆయన కంఠంలో హాస్యం గిలి గింతలు పెడుతుంది. తనకు వచ్చిన గౌరవ పురస్కారా లను ఎప్పుడూ ప్రదర్శించు కోలేదు. కారు కూడా ఎక్కేవారు కాదు. రైలు లో సెకండ్ క్లాసులోనే ప్రయాణించే వాడు. మాయాబజార్‌లో నాన్న పాడిన 'వివాహ భోజనంబు' పాట 'సాంగ్ ఆఫ్ ద మిలీనియమ్'గా ఎంపికయినా ఏ మాత్రం గర్వించ లేదు. ఆయన సినిమా పరిశ్రమలో యాభై ఏళ్లకు పైగా ఉన్నప్పటికీ విజిటింగ్ కార్డు కూడా ఉండేది కాదు .ఆయన 78 సంవత్సరాల వయసు లో 2000, డిసెంబర్ 18న చెన్నైలో అస్వస్థతతో మరణించాడు. ఆయన కుమారుడు, కూచిపూడి నృత్య కోవిదుడు మాధవపెద్ది మూర్తి తన తల్లితండ్రుల జ్ఞాపకార్థం ' మాధవపెద్ది సత్యం అవార్డు, మాధవపెద్ది ప్రభావతి అవార్డును ' నెలకొల్పారు. ఆ పురస్కారం అందుకొన్న వారిలో ఎం. ఎస్. విశ్వనాథన్, పి. బి. శ్రీనివాస్ లాంటి ప్రముఖులున్నారు.

## పాండిత్యానికి ప్రతిరూపం

# విద్వన్మణి రాజన్న శాస్త్రి

నిరంతర పఠన మందే మనసును లగ్నం చేసి, సిద్ధి పొందిన సాహితీ తాపసి కొరిడె రాజన్న శాస్త్రి. కావ్య వ్యాఖ్యల్లో మల్లినాథసూరి వలె, శాస్త్ర వ్యాఖ్యలలో అభినవ గుప్తుని వలె, శ్లేష రచనలో శ్రీహర్షుని వలె, కమనీయ కవితలో కాళిదాసు వలె వచన రచనలో దండి వలె, ప్రసంగాలలో కవిసామ్రాట్ వలె భాసించిన బహుముఖ ప్రజ్ఞాశాలి రాజన్న శాస్త్రి. వేద వేదాంగ శాస్త్ర ఆగమ సకల కళలకు కాణాచి అయిన ధర్మపురి క్షేత్రంలో 1933 జూన్ 2న జన్మించిన శాస్త్రి, ఇంటి వద్ద వేద సంస్కృత అధ్యయనాలు చేసి, మహారాష్ట్ర, గుజరాత్, ఇతర ప్రాంతాలలో లబ్ద ప్రతిష్టులైన తాడూరి బాలకృష్ణ శాస్త్రి వద్ద కావ్య పాఠాలు, పాలెపు వేంకటరాయ శాస్త్రి చెంత, అద్వైత పూర్వ మీమాంసాదులను అభ్యసించారు. సంస్కృతాంధ్రాలలో ప్రైవేటుగా పరీక్షలు రాసి ఉపాధ్యాయ, అధ్యాపక స్థాయి నుండి, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్య స్థాయికి, స్వయం కృషితో చేరుకున్నారు. మనోహర కవితాధారలను స్రవించడమే కాకుండా, అమర భాషలు శ్లేషలో రెండర్థాలతో "బలి పుష్ట విలసితం"అనే పేరుతో కాకి, రాజకీయ నేతక్షుద్రవ్యంలో సమానులే అనే భావం ప్రకటితమ య్యేలా, ఆయన ద్వర్థి లఘు రచన సమస్త భారతావనిలో అభిమాన పాత్రతకు కారణమైంది. అలాగే , "గణనాయక స్తవం" పేరుతో రచన... పైకి గణపతి ప్రార్థన, తరచి చూడ, లోన నాయకుల ప్రస్తావన ఇమిడించుకుంది. "మధుపవి గీతి" లో తేనెను త్రాగుతున్న తుమ్మెదను వర్ణిస్తూ త్రాగుబోతు దుశ్చర్యలను శ్లేషార్థంతో విరచించారు. హరిహర స్తుతి మరో శ్లేష కావ్యం. చలన చిత్రాలు కళ, విజ్ఞానం అందించాల్సిన సాధనాలుగా ఉండాలని, కానీ అది హింస, అశ్లీలతతో కూడి ఉంటున్నాయని ఆవేదన భరిత సామాజిక బాధ్యతలు వ్యక్తీకరించారు. అలంకార శాస్త్ర గ్రంథం పరిష్కారమే కాకుండా, అల్లసాని పెద్దనామాత్యుని "మను చరిత్ర" లోని ధ్వని సిద్ధాంత అనువర్తనాన్ని పరిశోధన గ్రంథ రూపంలో వెలువరించి, ప్రతిభను చాటి చెప్పి, డాక్టరేట్ పొందారు. చిన్నయసూరి బాల వ్యాకరణానికి వ్యాఖ్యానం రాశారు. మరో రచన తారావళి గ్రంథం పండితామోదం పొంది, దివంగత ప్రధాని పీ.వీ.నరసింహా రావు ద్వారా సన్మానితుల చేసింది. దివాకర్ల సాహితి ట్రస్టు నుండి పురస్కార గ్రహీతలు అయినారు. స్వర్ణ భారతి పురస్కారం లభించింది. హైదరాబాద్ సంస్కృత భాషా ప్రచార సమితికి "వైస్ ఛాన్సలర్" గా పనిచేసి సంస్కృత భాషామ తల్లికి నీరాజనాలు అందించే కృషి జరిపారు. దివాకర్ల పండిత మండలిలో "భువన విజయం' భారతా వరణం, శ్రీనాథ కనకాభిషేకాది రూపకాలలో విభిన్న పాత్రలు ధరించి జీవం పోశారు. తాము పుట్టువు నొంది, పెరిగిన ధర్మపురి క్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహుని సుప్రభాత శ్లోకాలు, నిత్య ఉషోదయ ప్రతిధ్వనులుగా, కొనసాగుతూ వస్తున్నాయి. భర్తృహరి శతక త్రయంకు



సంబంధించి చతుర్థ శతకం పేరున, 1987 లో "ఓరియంటల్ కాన్ఫరెన్స్" లో నూతన ఆవిష్కరణలు గావించి, విశేషాలను వివరించారు. "వసుమతీ వసుధాకరం" పేరుతో రాసిన సంస్కృత నాటకం, నాలుగు దశాబ్దాల నాటి సంస్కరణలపై వెలుగొంది ఆకాశవాణి కేంద్రం ద్వారా ప్రసారమై, సంస్కృత భారతిలో ప్రచురితమైంది. "వింశతి శతా బ్దీయ సంస్కృత కావ్యామృతం" లో భారత.దేశ వాసులకు సుపరిచితులైన, 20 మంది మహాకవుల సరసన స్థానాన్ని పొందారు. షోడశ్రీ అనే 16 మంది భారతీయ సంస్కృత కవుల పరిచయంలో, రాజన్న శాస్త్రి కవిత్వం ముద్రితంగా నిలిచింది. "నిబంధ రత్న సముచ్చయము", సరస్వత సుషమం, సూర్యోదయం, సాగరికా, సంవిద్, అమృతలతా, సంస్కృత శోధనా, సంస్కృత భారతి, మధురవాణి లాంటి అనేక పత్రికలలో వచ్చిన తమ రచనలను సంకలనం గావించారు. 3,500 శ్లోకాలతో కూడిన "ధర్మపురి క్షేత్ర మహాత్మ్యం" క్రీస్తుశకం 930 నాటి, ప్రాచీన తాళపత్ర గ్రంథాల్ని, స్థానికులు పండితులు కశోజ్జల సదాశివ శాస్త్రికి సహకరించి, పరిష్కరించి, దేవస్థానానికి ప్రచురణార్థం అందజేశారు. లక్ష్మీ నరసింహ సుప్రభాతం, ప్రపత్తి, కాళేశ్వర స్తుతి, హరిహర స్తుతి లాంటి దేవత స్తుతులతో తమ కవిత మాధుర్యాన్ని రంగరించారు. తమ పాండిత్య ప్రతిభతో యావత్ దేశానికి బహుముఖీన సాహిత్య సేవలందించి, తెలంగాణ పూర్వ పండిత సంప్రదాయ వారసునిగా, ప్రతినిధిగా నిలిచిన కొరిడె రాజన్న శాస్త్రి, 2013 మార్చి 11న పాంచభౌతిక శరీరాన్ని త్యజించి, పర బ్రహ్మలీనులైనారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేద,మధ్యతరగతి కుటుంబాలకు గొప్పవరం





**మంత్రి నిమ్మల రామానాయుడు.**

**రూ.63.33 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ.**

**పాలకొల్లు. మార్చి 10. ప్రజా జ్యోతి. (కొట్టి రామం.)** ముఖ్యమంత్రి సహాయనిధి పేద,మధ్యతరగతి కుటుంబాలకు గొప్పవరమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు అన్నారు. అనారోగ్యాలు పాలై అత్యవసర పరిస్థితుల్లో ప్రవేటు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నను నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం వంటిది అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు అన్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు క్యాంపు కార్యాలయంలో పాలకొల్లు నియోజకవర్గంలో పురపాలక సంఘం పరిధి,మూడు మండలాల పరిధిలోని 86 మంది లబ్ధిదారులకు రూ 62.33 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోటోను లబ్దిదారులకు మంత్రి నిమ్మల రామానాయుడు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి నిమ్మల మాట్లాడుతూ గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధిని నిర్వీర్యం చేసిందని ఒకటో రెండో ఇచ్చి చేతులు దులుపుకు కునేవారని అన్నారు. ఎన్డీఏ ప్రజా ప్రభుత్వంలో ధరఖాస్తు చేసుకున్న వారందరికీ నూటికి నూరుశాతం లబ్ధిదారులకు చెక్కులను అందజేసి ఆదుకుంటున్నామన్నారు. నిరుపేదల అభివృద్దే లక్ష్యంగా ఆపదలో ఉన్న ఎన్నో కుటుంబాలను సియం సహాయనిధి మంజూరు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆపద్భందువునిగా అదుకుంటున్నారని మంత్రి తెలిపారు.నియోజక వర్గం నలుమూలలు నుండి వస్తున్న ధరఖాస్తులను అన్ని పరిశీలన చేసి ముఖ్యమంత్రి కార్యాలయంకు స్వయంగా తీసుకువెళ్ళి నిరుపేదల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మానవతా దృకృథంతో ప్రతి ఒక్కరికి ఆర్ధిక సహాయాన్ని మంజూరు చేయించి మంజూరైన చెక్కులను లబ్ది దారులకు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. పాలకొల్లులో వందపడకల ప్రభుత్వ హాస్పిటల్ కు 12.60 కోట్లు నిధులు మంజూరు చేస్తే రెండు సంవత్సరాలలో పూర్తి కావలసిన పనులు ఐదు సంవత్సరాలైనా పూర్తి కాకపోవటం గత ప్రభుత్వ పాలకుల పాలనకు సాక్ష్యం అన్నారు. మిగిలిన పనులు పూర్తి చేసి హాస్పిటల్ ను ప్రారంభించి ప్రజలకు వాడుకలోకి తెస్తామన్నారు. డయాలసిస్ సెంటరు ఈ వారంలో పూర్తిచేసి పట్టణ, పరిసర మండలాల ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గండేటి వెంకటేశ్వర రావు, పెచ్చేట్టి బాబు, బోనం చినబాబు,కోడి విజయ భాస్కర్, ఉన్నమట్ల ప్రేమ కుమార్,మామిడిశెట్టి పెద్దిరాజు, ధనాని సూర్య ప్రకాష్, పాముల రజినీ కుమార్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, పీతల శ్రీనివాసు,బొప్పన హరికిషోర్, మండల సమన్వయ కమిటీ సభ్యులు,టిడిపి,బిజెపి, జనసేన నాయకులు, పాల్గొన్నారు.

# అరెస్టులు నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు







**సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబు**

**బద్వేల్ మార్చి 10 (ప్రజా జ్యోతి న్యూస్)** సోమవారం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) బద్వేల్ ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో గత సంవత్సరం నిర్వహించిన 42 రోజుల రాష్ట్ర వ్యాప్త సమ్మె సందర్భంగా ప్రభుత్వం అంగీకరించిన వాగ్దానాలను అమలు చేయాలని నేడు విజయవాడలో నిర్వహించ తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమాన్ని విచ్ఛిన్నం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులు ,నిర్బంధాల ద్వారా తీసుకున్న చర్యలను నిరసిస్తూ రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీవో గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబు, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు గౌరవ అధ్యక్షురాలు కె. సుభాషిని లు సంయుక్తంగా మాట్లాడుతూ.... అంగన్వాడి సమస్యల పరిష్కారం కోసం నేడు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన మహా ధర్నా కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అరెస్టులు నిర్బంధాల ద్వారా అణచివేయాలనుకోవడం దుర్మార్గకరమైన చర్య అని, శాంతియుతంగా విజయవాడ కు వెళుతున్న అంగన్వాడీ కార్యకర్తలను రైల్వే స్టేషన్లు, బస్టాండ్లలలో అరెస్టులు చేయడం అనైతిక చర్యఅని, అరెస్టులు నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని, గత ప్రభుత్వ హయాంలో 42 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా చారిత్రాత్మక సమ్మె నిర్వహించిన సందర్భంగా అంగీకరించిన హామీలు నూతన కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడిచిన హామీలు అమలు చేయలేదు. సెంటర్ల నిర్వహణకు సొంత పెట్టుబడులు పెట్టి సెంటర్ లు నిర్వహిస్తున్నారని, రకరకాల యాపులతో అంగన్వాడీలపై పనిభారం పెరిగిందని, అంగన్వాడీలకు కేంద్ర ప్రభుత్వం 2014 సంవత్సరం నుండి వేతనాలు పెంచలేదని, 2022లో సుప్రీంకోర్టు అంగన్వాడి వర్కర్లకు గ్రాట్యుటీ అమలు చేయాలని చేసిన తీర్పు అమలకు నోచుకోలేదని, గుజరాత్ హైకోర్టు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఇచ్చిన తీర్పు కూడా పాలకులు తుంగలో తొక్కారని, అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని, మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ వెంటనే జీవో జారీ చేయాలని, హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లైన్స్ రూపొందించి అమలు చేయాలని, అంగన్వాడీ లందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, సెంటర్లకు ఉచితంగా గ్యాస్ సరఫరా చేయాలని, ఫ్రీ స్కూల్ విలీనాన్ని ఆపాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో రానున్న కాలంలో మరో దీర్ఘకాలిక పోరాటానికి సన్నద్ధం కావాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఇరుపోతు ఓబులేసు, పట్టణ నాయకులు షేక్ మస్తాన్ షరీఫ్, రూరల్ నాయకులు ముడమాల ఓబుల్ రెడ్డి, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బద్వేల్ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి ఆర్.హుస్సేనమ్మ, ప్రాజెక్టు నాయకురాళ్లు కళావతి,జయప్రద, రత్నమ్మ,కె.వి. సుభాషిని, విజయమ్మ,వాణి, సరోజ,వసంతమ్మ,లక్ష్మీ నరసమ్మ,శారదా, సుబ్బమ్మ, అనురాధ,సులోచన, లక్ష్మమ్మ,భారతి, సుధ, ప్రభావతి,సీయోను కుమారి,క్రిష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# యువత పోరుకు సిద్ధం కండి

**విద్యార్థులు , నిరుద్యోగులు జీవితాలతో కూటమి సర్కార్ చెలగాటం**

**విద్యార్థులను విద్యకు దూరం చేసేలా ప్రభుత్వ తీరు**

**నిరుద్యోగులను వంచించిన కూటమి సర్కార్ తీరుకు నిరసనగా ఈ నెల 12 న యువత పోరుతో ప్రభుత్వాన్ని ప్రశ్నిద్దాం**

**విద్యార్థులు , నిరుద్యోగులు ,పార్టీ కేడర్ కదలి రావాలి**

**కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు**



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** ఈ నెల 12 వ తేదీన వైఎస్సార్సీపీ చేపట్టిన యువత పోరు కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో విద్యార్థులు , నిరుద్యోగులను వంచించిన కూటమి సర్కార్ వైఖరిని ఖండించేందుకు ప్రతీ ఒక్కరూ సిద్ధం కావాలని వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు ( లక్ష్మణ రావు ) పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి సర్కార్ అధికారం చేపట్టడంతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు , నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. సకాలంలో ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 3900 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉన్నప్పటికీ బడ్జెట్లో కేవలం 2600 కోట్లు మాత్రమే కేటాయించడం దుర్మార్గపు చర్య అన్నారు. పేద మధ్య తరగతి విద్యార్థులకు చదువు దూరం చేసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని తెలిపారు. 20 లక్షల ఉద్యోగాలు , ప్రతీ నెల రూ. 3 వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని చంద్రబాబు కూటమి ప్రభుత్వం మాట తప్పారని ఆరోపించారు. నిరుద్యోగ భృతికి 7200 కోట్లు అవసరం కాగా బడ్జెట్లో కనీసం ఒక్క రూపాయి కూడా ప్రకటించలేదని , నిరుద్యోగులను , ఉద్యోగులను వంచించి మోసం చేసిన కూటమి సర్కార్ తీరుకు నిరసనగా ఈ నెల 12 వ తేదీ శ్రీకాకుళం కలెక్టరేట్ వద్ద చేపట్టబోయే నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున విద్యార్థి సంఘాలు , యువజన సంఘాలు, నిరుద్యోగ యువతీ ,యువకులు , వైఎస్సార్సీపీ సర్పంచులు , ఎంపిటిసిలు నాయకులు , కార్యకర్తలు,తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు.

## పలు షాపుల లో చైల్డ్ లేబర్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీలు ..

పాతపట్నం మార్చి 10, ప్రజా జ్యోతి న్యూస్.

18 సం లలోపు పిల్లలను పనిలో పెట్టొద్దు చైల్డ్ లేబర్ ఆఫీసర్ వై.ఎస్. కైలేశ్వరరావు , పాతపట్నం మండల కేంద్రంలో సోమవారం నాడు సోమవారం నాడు శ్రీకాకుళం జిల్లా చైల్డ్ లేబర్ ఆఫీసర్ వై.ఎస్. కైలేశ్వర రావు ఆద్వర్యంలో సోమవారం పాతపట్నంలో బట్టలశాపులు, మెకానిక్ శాపులు, హెరీటల్స్, తదితర షాపులను తనిఖీలు చేసారు. ఈ తనిఖీల్లో షాపుల ఒనర్లతో లేబర్ ఆఫీసర్ మాట్లాడుతు 18 సంవత్సరాల లోపు బాలలకు పనిలో పెడితే షాప్ యజమానులపై కేసు నమోదు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో చైల్డ్ లేబర్ ఆఫీసర్ వైఎస్ కైలేశ్వరరావు, పాతపట్నం పోలీస్ కానిస్టేబులు రామకృష్ణ , (బ్రెడ్స్), కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ నుండి జి. జగన్నాధం, మండల ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ నుండి సిఆర్పిలు సుభాష్ ప్రధాన్, బాబురావు, రాం భూషణరావు, ఐ సి పి వి నుండి ఎస్. వైకుట రావు తదితరులు పాల్గొన్నారుఈ తనిఖీల్లో దువ్వార వీధి జంక్షన్ వద్ద ఉన్న రాజస్థాన్ పకోడీ షాప్ లో పనిచేస్తున్న



18 సంవత్సరాలలోపు అబ్బాయిని గుర్తించి షాప్ యజమానికి జరిమానా విధించారు.

## 16వ జాతీయ స్థాయి నాటికల పోటీలు



**పాలకొల్లు. మార్చి 10. ప్రజా జ్యోతి. (కొట్టి రామం.)** పాలకొల్లు కళా పరిషత్ ఈనెల 15, 16, 17 తేదీలలో పాలకొల్లులో 16వ జాతీయ స్థాయి నాటికల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ నాటికల పోటీలకు ముఖ్య అతిథిగా రావాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని పాలకొల్లు కళా పరిషత్ అధ్యక్షులు కె.వి. కృష్ణ వర్మ, మానాపురం సత్యనారాయణ, జక్కంపూడి కుమార్, మేడికొండ శ్రీనివాస్ చౌదరి, కొల్లి కొండా ప్రసాద్, కొణిజేటి గుప్తాలు కలిసి ఆహ్వానించారు.ఈ మేరకు నాటిక పోటీల ఆహ్వాన పత్రికను వారు మంత్రివర్యులకు అందచేశారు.

## పురపాలక సంఘంలో ప్లాస్టిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహరించండి

**మున్సిపల్ కమీషనర్, నరసింహారెడ్డి**



**బద్వేల్ మార్చి 10 (ప్రజా జ్యోతి న్యూస్)** సోమవారం పురపాలక సంఘం లో పలు ఏరియాలలో మునిసిపల్ కమీషనర్ నరసింహా రెడ్డి ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా తనఖీలు చేశారు. పాలు అమ్మేవారు టీ షాప్ యందు ప్లాస్టిక్ కవర్ ల నందు పార్సిల్ చేయడం ద్వారా ప్లాస్టిక్ కరిగి క్యాన్సర్ కారకాలు అందులో కలవడం జరుగుతాయన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్లాస్టిక్ వాడకుండా ప్రత్యామ్నాయంగా ఏమి వాడాలో దిగువ పట్టికలో తెలియజేయడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ నిషేధంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. శానిటేషన్ సెక్రెటరీ లు తనఖీ చేస్తూ ప్లాస్టిక్ వాడకుండా చర్యలు తీసుకోవడం తో పాటు క్యారీ బ్యాగులు తెచ్చుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

## ఈనెల 12న భీమవరం లో జరిగే వైసిపీ యువత పోరును జయప్రదం చేయండి.

**పాలకొల్లు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి గుడాల గోపి.**



**పాలకొల్లు. మార్చి 10.ప్రజా జ్యోతి (కొట్టి రామం )** విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలను అంధకారంలోకి నెట్టేస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ, విద్యార్థులకు, నిరుద్యోగులకు అండగా నిలవడానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈనెల 12న పశ్చిమ గోదావరి జిల్లా కేంద్రమైన భీమవరం లో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వైసీపీ ఆధ్వర్యంలో జరిగే యువత పోరును జయప్రదం చెయ్యాలని పాలకొల్లు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి.) కోరారు.లిపాలకొల్లు వైసీపీ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి యువత పోరు పోస్టర్ ను సోమవారం ఆయన ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, నిరుద్యోగులు, యువత , కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమం లో కర్రా జయసరిత లీలా భగవాన్ నారాయణ బండి రమేష్ గంగా పవన్ పీ టర్సన్ చిన్ని గేదెల నరసింహ రావు మామిడి బాబు జోగాడ ఉమా మహేశ్వరావు దేవ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పై పిర్యాదు

**– పొందూరు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసిన మండల జనసేన నాయకులు**



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** జనసేన పార్టీ అధ్యక్షులు , రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన దువ్వాడ శ్రీనివాస్ పై తగిన చర్యలు తీసుకోవాలని పొందూరు మండల జనసేన నాయకులు కొంచాడ చిన్నం నాయుడు పొందూరు స్టేషన్ లో పిర్యాదు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కించ పరిచే విధంగా ,ప్రాంతాల పార్టీల మధ్య విభేదాలు రెచ్చగొట్టేలా దువ్వాడ చేసిన వ్యాఖ్యలు జనసేన నాయకుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. తక్షణమే అతనిపై కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నాడ బాలకృష్ణ , గార బాబూరావు , వావిలపల్లి చక్రధర్ , పైడి రాంబాబు , బెల్లాన శివ , ఆశపు శివ , కొంచాడ సిమ్మి నాయుడు , పురుషోత్తం , ఇల పండ సతీష్ , గురుగు బెల్లి ప్రకాష్ పాల్గొన్నారు

# కమ్యూనిజం అజేయమైనది

## సిపిఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర

**బద్వేల్ మార్చి 10 (ప్రజా జ్యోతి న్యూస్)** సోమవారం పట్టణం లోని జె.వి. భవన్ లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఏరియా సమితి ఆధ్వర్యంలో రాజకీయ వైజ్ఞానిక శిక్షణ తరగతుల ను సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ప్రారంభించారు. ఈ తరగతులకు ప్రిన్సిపల్ గా సిపిఐ పట్టణ కార్యదర్శి పి బాలు వ్యవహరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన విప్లవకర ఏకైక రాజకీయ పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని సాయిధంతిక రాజకీయాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలర్పించిన రజాకారులను తరిమికొట్టి పేదలకు భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదే కానీ నేడు భారతదేశంలో అనేక సంస్కరణలు వచ్చాయని ఈ సంస్కరణలో పేదలను అభివృద్ధి పరచడంలో ఎంత మాత్రం ఉపయోగపడ లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక సామాజిక స్థితిగతులపై ఎప్పటికప్పుడు మెలకువగా ఉంటూ గమనిస్తూ దేశ చరిత్రలో సమగ్ర అభివృద్ధిలో తమ వంతు పాత్ర వహించాలని నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలనను నిరసించాలని ఆయన పిలుపునిచ్చారు. ఉపాధి హామీ చట్టం ప్రవేశపెట్టడంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకమని తెలిపారు. ప్రతి కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు రాజకీయ సైద్ధాంతిగా అవగాహన కల్పించుకోవాలని లేకుంటే మతోన్మాదులను ఎదిరించలేమని నేడు కేంద్రంలో నియంతృత్వ పరిపాలన సాగిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం మద్దతుగా అండగా నిలబడటం సిగ్గుచేటు అన్నారు.



ఈ శిక్షణ తరగతుల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ ,పి .చంద్రశేఖర్ ఉపాధ్యాయుడు సావంత సుధాకర్. ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్. ఏరియా కార్యవర్గ సభ్యులు ఇమ్మానియేల్ .పెంచలయ్య. నాగేష్. విజయమ్మ. సునీల్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

# టాలెంట్ టెస్ట్ లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి అభినందించిన రామరాజు మాస్టర్..

స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల – పాతపట్నం మెయిన్ లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. కృష్ణారావు అధ్యక్షతన జరిగిన అభినందన సభలో తేదీ. 09/03/2025 ఆదివారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల – పెద్దసీధిలో మదర్ థెరీసా సేవా సంఘం వారు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో 73 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచి, స్థానిక శాసన సభ్యులు మామిడి గోవిందరావు చే బహుమతి అందుకున్న పొట్నూరు ప్రేమ్ కు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పారశెల్లి రామరాజు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థికి ట్రస్ట్ తరపున మెమెంటో అందించడం జరిగింది. అంతేకాకుండా విద్యార్థి తల్లిదండ్రులైన పొట్నూరు భరత రమేష్ నాయుడు, పొట్నూరు సుహాసిని మహాపాత్రోలను కూడా ట్రస్ట్ తరపున దుశ్శాలువతో సత్కరించడం జరగడం జరిగింది. అలాగే మోడల్ పరీక్ష పేపర్లు తయారీ, జి.కె. బిట్లు తయారీలో సహకరించిన ఉప్పు పృథ్వీరాజ్ ను కూడా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తు కు ఇలాంటి టాలెంట్ టెస్ట్ లు ఉపయోగపడతాయని, తల్లిదండ్రులు కూడా పిల్లల అభిరుచుల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ సిబ్బంది ఎన్. బాలామణి, బి. రాజేశ్వరి, ఎ. దాలయ్య, బి. రవి, జె. గాయత్రి, ఎం. రమణ, ఎన్. ఈశ్వరమ్మ, హెచ్. శ్యామల, విద్యాకమిటీ చైర్మన్ శ్రీమతి ఎస్. గాయత్రి, వైస్ చైర్మన్ శ్రీ బి. సంతోష్, ఫుడ్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## నేటి మహిళలకు ఆదర్శమూర్తి సావిత్రిబాయి పూలే



**బద్వేల్ మార్చి 10 (ప్రజా జ్యోతి న్యూస్)** సావిత్రిబాయి పూలే నేటి మహిళలకు ఆదర్శమూర్తి అని స్త్రీ అభ్యున్నతకై కృషి చేసిందని మహిళా మూర్తులకు సావిత్రిబాయి పూలే ఆదర్శ మూర్తి అని మహిళల హక్కుల కోసం పోరాడాలని డివైఎఫ్ఐ బద్వేలు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు షేక్ మస్తాన్ షరీఫ్. ఎస్ కే ఆదిల్ తెలిపారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా బద్వేలులో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జనవరి 3 1831 లో జన్మించి మార్చి10 1897లో పూణేలో మరణించింది అన్నారు .ఆమె భర్త గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. దేశంలో మహిళలకు మొదటి పాఠశాల నిర్మించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. సావిత్రిబాయి పూలే ఒక భారతీయ ఉపాధ్యాయురాలు సామాజిక సంస్కర్త భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అన్నారు. మహారాష్ట్రలో జ్యోతిరావుపూలేతో కలిసి భారత దేశంలో మహిళల హక్కులను మెరుగుపరచడంలో ఆమెకిలక పాత్ర పోషించిందన్నారు. ఆమెను భారతదేశ స్త్రీవాదన ఉద్యమానికి మార్గదర్శకరాలిగా భావిస్తారన్నారు.కులం మరియు లింగం ఆధారంగా ప్రజలపై వివేక్షత మరియు అన్యాయమైన ప్రవర్తనను రద్దు చేయడానికి ఆమె ఎంతో కృషి చేసిందన్నారు. అటువంటి గొప్ప మహిళామూర్తి అయిన సావిత్రిబాయి పూలే ని స్మరించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.కానీ నేడు దేశంలో మహిళలు,స్త్రీ లు చదువు కోసం గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా దూరం అవుతున్నారన్నారు. నిత్యం దాడులు,అత్యాచారాలు దేశంలో ఎక్కువ అయ్యాయని మహిళలకు రక్షణ కరువైందని అన్నారు.బలమైన చట్టాలు వున్నప్పుడే దోషులకు శిక్షలు పడినప్పుడే మహిళలపై దాడులు,అత్యాచారాలు తగ్గుతాయని అన్నారు.మహిళలు ఉన్నత చదువులు చదివి మార్గదర్శకులు అవ్వాలని దానికి ప్రభుత్వాల సహకారాలు వుండాలని అన్నారు.హక్కుల కోసం మహిళలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్ష కార్యదర్శులు ముడమల ఓబుల్ రెడ్డి ఉప్పలూరు బాల గురవయ్య. మహిళా కో కన్వీనర్ నాగేశ్వరి. షేక్ ఫయాజ్. మహిళా సంఘం అధ్యక్షురాలు అనంతమ్మ. తదితరులు పాల్గొన్నారు.


## సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి.



**పాతపట్నం మార్చి 10, ప్రజా జ్యోతి న్యూస్..** శ్రీకాకుళం జిల్లా, పాతపట్నం మండలం ,పాతపట్నం ఎమ్మార్సీ ఆవరణలో , సావిత్రిబాయి పూలే 128 వర్ధంతి కార్యక్రమం, మండల విద్యాశాఖ అధికారి సి.హెచ్. తిరుమలరావు అధ్యక్షతన, పాతపట్నంనకు చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో జరిగింది.మొదటిగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడమైనది.ముఖ్య అతిథులుగా పాతపట్నంసిఐ . వి.రామారావు,ఎం.పీ.డీ.వో.పి.చంద్రకుమారి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ–సావిత్రిబాయి పూలే సంఘసంస్కర్తగా, ఉపాధ్యాయినిగా, రచయిత్రిగా సమాజానికి ఎంతో సేవ చేశారని, కులమత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపని అని అన్నారు.విశిష్ట అతిథులుగా ఎస్ఐ బి.లావణ్య హీరమండలం లేబర్ ఆఫీసర్ వై. సై శైలేష్ కుమార్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ–సావిత్రిబాయి పూలే భారతదేశపు మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలని , భారత దేశములో ,పూణేలో బాలికల కోసం తన భర్త అయిన జ్యోతిరావు పూలే తో కలిసి మొట్టమొదట పాఠశాలను స్థాపించారని అన్నారు.రామరాజు మాష్టారు మాట్లాడుతూ తన భర్త జ్యోతిరావు పూలే తో కలిసి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేశారని, మార్చి 10వ తేదీ 1897 సంవత్సరమున 66 ఏళ్ల వయస్సులో ప్లేగు వ్యాధి కారణముగా మరణించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రెడ్స్ స్వచ్ఛంద సంస్థ స్వచ్ఛంద సేవకులు జగన్, ఎం.ఆర్.సి. సిబ్బంది,సి.ఆర్.ఎం.టి.లు పాల్గొన్నారు.

## హిందువుల పై దాడులను ఖండించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు ..

**శ్రీకాకుళం మార్చి 10, ప్రజా జ్యోతి న్యూస్** అన్నమయ్య జిల్లా రాయచోటిలో జరిగిన సంఘటనలో ముస్లింలు హిందువులపై దాడులు చేయడం సరైన సంస్కృతి కాదని ఈ విషయంలో హిందువులు అంతా ఒకే త్రాటిమీదకు వొచ్చి ఖండించాలని శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు కోరారు.ఈ ఘటనలో హిందువులపై దాడి చేసిన వారిని శిక్షించాలని కోరుతూ సోమవారం శ్రీకాకుళం జిల్లా విశ్వహిందూ పరిషత్ శాఖ ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిరసన ధర్నా నిర్వహించారు..సర్వమత సౌభ్రాతృత్వం పాటించే దేశంలో ప్రపంచంలో శాంతియుత వాతావరణంలో ముందుకు వెళుతున్న భారతదేశంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటువంటి ఘటన జరగడం చాలా బాధాకరమన్నారు. అయితే హిందువులు పై దాడులు జరిగితే ఏకపక్షంగా పోలీసులు హిందువులు తప్పు చేశారంటూ కేసులు పెట్టడం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇలా జరిగడం మరింత బాధను కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు.



రాయచోటి సంఘటనలో బాధ్యులైన పోలీసులుపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్ లో ఇలా జరగకుండా చూడాలని సిరిపురం తేజేశ్వర రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## యువత మత్తు పదార్థాలకు బానిసకావద్దు

మత్తు పదార్థాలతో జీవితం అంధకారం అవుతుంది

సి. ఐ సత్యన్నారాయణ




**ఆమదాలవలస , జ్యోతి న్యూస్:** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మత్తు పదార్థాలకు బానిసలై జీవితం నాశనం చేసుకోవద్దని ఆమదాలవలస సి. ఐ సత్యన్నారాయణ , ఎస్. ఐ బాలరాజు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సి. ఐ ఆధ్వర్యంలో ఎస్. ఐ బాలరాజు సిబ్బంది తో మెట్టెకు వలస ప్రాంతంలో మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సి. ఐ సత్యన్నారాయణ మాట్లాడుతూ మత్తు పదార్థాల విషయంలో యువత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మాదక ద్రవ్యాలు వినియోగం వల్ల శారీరక , మానసిక సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు. అనేక రంగాల్లో రాణించాల్సిన యువత మద్యం మత్తులో జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. మత్తు పదార్థాలను వినియోగించిన , అక్రమ రవాణా చేసిన చట్టరీత్యా నేరమని , వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఏజెన్సీ ప్రాంతం నుండి నిరసన కార్యక్రమానికి తరలి వెళ్లిన హిందువులు.

.జీలుగుమిల్లి మండల బిజెపి అధ్యక్షులు గుడ్ల రాంబాబు.

జై శ్రీరామ్ జై జై శ్రీరామ్.




**ప్రజాజ్యోతి న్యూస్/ జీలుగుమిల్లి** విశ్వహిందూ పరిషత్ పిలుపుమేరకు ఏజెన్సీ ప్రాంతం నుండి హిందువులు ఏలూరు కలెక్టర్ కార్యాలయానికి తరలి వెళ్లారు. జీలుగుమిల్లి, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, బుట్టాయిగూడెం, వేలూరుపాడు, కుకునూరు మండలాల నుండి హిందువులు నిరసన వ్యక్తం చేస్తూ తరలి వెళ్లారు. రాయచోటి గ్రామంలో కళ్యాణ అనంతరం ఉత్సవ ఊరేగింపులో హిందువులపై దాడి చేసి అక్రమ కేసులు బనాయించినందుకు నిరసనగా ఏలూరు తరలి వెళ్లారు. కూటమి ప్రభుత్వంలో ఉండి హిందువులపై దాడి జరిగిన పట్టించుకోకపోవడం పైన రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ఏజెన్సీ ప్రాంతాల నుండి హిందువులు తరలి వెళ్లారు. దారి పొడవున జై శ్రీరామ్ నినాదాలతో నీరసం చేస్తూ వెళ్లారు. బిజెపి జి%ా

## ఎస్పీ నిర్వహించిన పిజిఆర్ఎస్ కు 89 వినతులు.. అర్జీదారులకు జిల్లా ఎస్పీ భరోసా..



**బాపట్ల జిల్లా మార్చి 10:– (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** నిర్దిష్ట గడువులోపు చట్ట పరిధిలో విచారించి అర్జీలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించారు.పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పి సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన 89 మంది ఫిర్యాదీదారులు వారి వ్రాతపూర్వకమైన అర్జీలను ఎస్పీ కి అందజేశారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్థి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాల గురించి ఇచ్చిన అర్జీలను పరిశీలించి చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరిస్తామని అర్జీదారులకు జిల్లా ఎస్పీ భరోసా కల్పించారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను నిర్ణీత గడువు లోపు చట్ట పరిధిలో విచారించి పరిష్కరించాని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ లకు, కార్యాలయాలకు వివిధ సమస్యలపై వచ్చే అర్జీదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారం కోసం తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను పోలీస్ ప్రధాన కార్యాలయంకు పంపాలని చెప్పారు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, పిజిఆర్ఎస్ సెల్ ఎస్ఐ శ్రీనివాస్ ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం వల్లే తమ్మయ్య బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు..




**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు** బాధితురాలు చంద్రకళ ప్రత్తిపాడు, ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఆదివారం జరిగిన గందరగోళంపై ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామానికి చెందిన బాధితురాలు చంద్రకళ స్పందించారు. బూరుగుపూడి శివారు రోడ్డు ప్రమాదంలో గాయపడి తాను తన బిడ్డ చంద్రశేఖర్ గాయపడ్డామని 108లో ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి మధ్యాహ్నం రెండు గంటల సమయంలో వచ్చామని వైద్యులు, సిబ్బంది పట్టించుకోకపోవడంతో తమకు సుదీర్ఘకాలంగా తెలిసిన పెద్దగా వరుపుల తమ్మయ్య బాబుకు సమాచారం అందించడంతో ఆయన తో ఇక్కడి వైద్యులు ఫోన్లో మాట్లాడేందుకు నిరాకరించడంతో ఆయనే స్వయంగా రావాల్సి వచ్చిందని అప్పటికి వైద్య సిబ్బంది నిర్లక్ష్యం గా వ్యవహరించడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేయాల్సి వచ్చిందన్నారు. తనకు తన బిడ్డ చంద్రశేఖరకు వైద్యం చేయకపోగా చిన్న విషయాన్ని రాజకీయం చేసిన ప్రత్తిపాడు సిహెచ్ వైద్యులు గందరగోళం మధ్య తమని వైద్య సేవలో పట్టించుకోవడమే మానేశారన్నారు. తమ బిడ్డకు పరిస్థితి బాలేదని తీవ్ర గాయాలతో బాధపడుతున్నాడని కనీసం ఇంజక్షన్ అయిన చేయాలని సిబ్బందిని కోరగా అలాంటివి జరగవని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారన్నారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది వ్యవహరిస్తున్న తీరిపై జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దృష్టి సారించాలని కోరారు. తమకు ఏళ్ల తరబడి అన్ని విధాలుగా ఆదుకుంటున్న తమ్మయ్య బాబుపై చర్యలు ఉపసంహరించుకోవాలని కోరారు.

## మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్న కురసాల కన్నబాబు



**కాకినాడ ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** కాకినాడ రూరల్ మండలం కొవ్వాడ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి వారిని కాకినాడ రూరల్ మాజీ శాసనసభ్యులు,మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు దర్శించుకున్నారు.సోమవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవాలయ సాంప్రదాయం ప్రకారం ఆలయ అర్చకులు కన్నబాబు కుటుంబ సభ్యులకు తీర్థప్రసాదాలు ఇచ్చి వేద ఆశీర్వాదం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గంగనాపల్లి యువ నాయకుడు చవ్వాకుల సుధీర్,కాకినాడ రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తొండంగి మండల జనసేన పార్టీ ఆవిర్భావ సభ సన్నాహక సమావేశం




**శంఖవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ %దీూఎ% ప్రసాద్** సోమవారం అన్నవరం శేషాద్రి సదన్ ఫంక్షన్ హాల్ నందు జన సైనికుల ఆత్మీయ సమావేశం తొండంగి మండల అధ్యక్షులు బెండపూడి నాయుడు ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం గురించి వక్తలు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతి జన సైనికుడు జన సమీకరణ చేయాలని తన పని అన్నట్టు ఈ జన సైనికుడు తమ భుజాలపై వేసుకొని భారీ సంఖ్యలో కార్యకర్తలను తరలించాలని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ తంగేలా ఉదయ్ శ్రీనివాస్ విచ్చేయగా ఆయనను మండల నాయకులు సగౌరవంగా ఆహ్వానం పలికి ఆయనను సాలువారితో సన్మానించగా తదుపరి ఉదయ్ శ్రీనివాస్ పోస్టర్ ఆవిష్కరణ కూడా చేశారు . ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కుడా చైర్మన్ మరియు కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు "శ్రీ తుమ్మల రామస్వామి" (బాబు) మరియు రాజమండ్రి అర్బన్ ఇంచార్జ్ "శ్రీ అత్తి సత్యనారాయణ" రాష్ట్ర ప్రోగ్రామింగ్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ. "శ్రీ నల్లం వాసు" ( బుల్లెట్ వాసు ) మరియు తుని నియోజకవర్గ పాయింట్ అఫ్ కాంటాక్ట్ చోడిశెట్టి గణేష్.జిల్లా కార్యవర్గ సభ్యులు వంగళపూడి నాగేంద్ర, పలివెల లోవరాజు , ఐటీ కోఆర్డినేటర్ బూసాల మణిబాబు అన్నవరం జనసేన నాయకులు శ్రీ రెడ్డి చిరంజీవి మరియు తొండంగి మండల జనసేన నాయకులు,గ్రామ అధ్యక్షులు వీరమహిళలు, కార్యకర్తలు అందరు పాల్గొనడం జరిగినది

## శ్రీ నీలమణి దుర్గా అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ గాదే శ్రీనివాసుల నాయుడు..





**పాతపట్నం మార్చి 10, ప్రజా జ్యోతి న్యూస్..** ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అఖండ మెజారిటీతో విజయం సాధించిన డాక్టర్ గాదె శ్రీనివాసులు నాయుడు సోమవారం నాడు ఉత్తరాంధ్ర ఇలవేల్పు, కోరిన కోర్కెలు తీర్చే ఆరాధ్య దైవం, పాతపట్నం శ్రీ నీలమణి దుర్గ అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన సందర్భంగా ఆయనకు పంచాయతీరాజ్ టీచర్స్ యూనియన్ వాటి మిత్ర సంఘాలైన ఏపీటీఎఫ్, ఆపస్, పండిత పరిషత్ తదితర సంఘాల నాయకులు,కార్యకర్తలు అశేషముగా హాజరై ఘన స్వాగతం పలికారు. శ్రీనివాసుల నాయుడు కి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు, వేద పండితుల చేతుల మీదుగా శాస్త్రోక్తంగా అమ్మవారికి పూజలు నిర్వహించి,అమ్మవారికి చీర,పూలదండను సమర్పించారు అనంతరము జరిగిన సమావేశంలో శ్రీనివాసుల నాయుడు మాట్లాడుతూ నా విజయానికి కృషిచేసిన అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు, ఉపాధ్యాయుల కోసమే నేను ముఖ్యమంత్రి ని కలియటం జరిగినదని. ప్రభుత్వ అధినేత ఆహ్వానం మేరకు ఆయనని కలిసి మన సమస్యలు కొంతవరకు విన్నవించడం జరిగిందని ఏప్రిల్ నెలలో ప్రమాణస్వీకారం చేసిన తర్వాత పూర్తిస్థాయిలో ప్రభుత్వ పెద్దలను ఒప్పించి మనకు అవసరమైన జీవోలన్నీ తేవడానికి నా వంతుగా ప్రయత్నం చేస్తానని ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కేశవరావు,పూర్వ అధ్యక్షులు వి.హరిచంద్రుడు, కార్యవర్గ సభ్యులు ఏ.మాధవరావు, పాతపట్నం పిఆర్టియు రథసారధులైన ఆర్.మధుసూదనరావు,అమర జనార్ధన్ రావు,భీమసేన పండ, బి.మిన్నారావు,పి మురళీకృష్ణ, ఎస్.రామారావు, ఏ.రమేష్ కుమార్, నరసింగ ప్రసాద్ నాయక్,మిత్ర సంఘ నాయకులైన డి.చలపతిరావు, నాగేశ్వరరావు సోయి, హిరమండలం అధ్యక్షులు పల్లి.రాంబాబు,సారవకోట అధ్యక్షులు జి.రమేష్ నాయుడు, ఏపీటీఎఫ్ సారవకోట అధ్యక్షులు బి.లక్ష్మీనారాయణ, మెలియాపుట్టి పిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు ఆర్ఎం దాస్, రమేష్ చౌదరి, పిఆర్టియు సభ్యులు సిహెచ్ బాబురావు,ఎ.శ్రీనివాసరావు,ఎం.నిరంజనరావు, ఎస్.రామారావు, అలిఖాన రమేష్ గణేష్ బరోడా, పిఆర్టియు పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఏ.భాస్కరరావు, పి రామరాజు మాస్టరు,మిత్ర సంఘాల కార్యకర్తలు, పిఆర్టియు కార్యకర్తలు, ఉపాధ్యాయులు అశేష%శీ%గా హాజరై ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినదని ఇంత రాత్రివేళ హాజరైన ఉపాధ్యాయులకు, పిఆర్టియు, మిత్ర సంఘ కార్యకర్తలకు కూడా పేరు పేరునా పాతపట్నం మండల శాఖ తరపున అమర జనార్దనరావు, భీమసేన పండా,తదితరులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు..

## విద్యార్థులకు సైబర్ మోసాలు, ఫోక్సో చట్టాలపై అవగాహన-ఎస్సై ఎస్ లక్ష్మి కాంతం



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం లంపకలోవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.సైబర్ మోసాలు,ఫోక్సో చట్టం,గుడ్ టచ్ బ్యాడ్ టచ్,ఈవ్ టీజింగ్ గురించి సోమవారం అవగాహన కల్పించారు.ప్రస్తుత సమాజంలో నేరాలు జరుగుతున్న తీరును గురించి విద్యార్థులకు వివరించి వాటి బారిన పడకుండా ఎలా అప్రమత్తంగా వ్యవహరించాలో అవగాహన కల్పించారు.ఈవ్ టీజింగ్లకు పాల్పడితే కఠినమైన చర్యలు ఉంటాయన్నారు.నూతన చట్టాల ప్రకారం బాలికలను మహిళలను అసభ్యకరమైన సైగలు,మాటలతో వేధిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు.సైబర్ నేరాల జరిగే తీరును సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 ఫిర్యాదు చేయాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసు శాఖ నుండి సహాయం పొందడానికి స్థానిక పోలీసులను సంప్రదించాలని (లేదా) టోల్ ఫ్రీ నెంబర్ 112కి కాల్ చేయాలని సూచించారు.సైబర్ నేరగాళ్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని వాట్సాప్, టెలిగ్రామ్,ఫేస్బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ల ద్వారా లింకులు పంపి మొబైల్ ఫోన్ లను హ్యాక్ చేసి సమాచారాన్ని చోరీ చేస్తున్నారన్నారు.సోషల్ మీడియా ద్వారా వచ్చే తెలియని లింక్లు క్లిక్ చెయ్యవద్దని సూచించారు.సైబర్ నేరస్థుల ఉచ్చులో పడి విలువైన డబ్బును కోల్పోతున్నారు.సోషల్ మీడియా ప్లాట్ఫామ్ లో ఆపరిచితులతో వ్యక్తిగత సమాచారం,ఓటీపీలను పంచుకోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజేష్, ఉపాధ్యాయులు కోడి శ్రీనివాసరావు,పీసీలు గోవింద్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆయాలకు కనీస వేతనాలు ఇవ్వాలి. సిపిఎం.



పోడూరు మార్చి 10, ప్రజాజ్యోతి న్యూస్. గత ఆరు సంవత్సరాలుగా పాఠశాల ఆయాలుగా పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు పెరుగుక అనేక ఇ బ్బందులు పడుతున్నారని సిపిఎం పార్టీ పెనుగొండ మండల నాయకుడు మాదాసు నాగేశ్వరరావు అన్నారు. సోమవారం పెనుగొండ తహసిల్దార్ ఆఫీస్ లో వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు రోజుకు నాలుగు సార్లు బాత్రూంలు శుభ్రం చేయాలని, కానీ ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్ని రకాల పనులు వారిచే టీచర్లు చేయిస్తున్నారని దుయ్యబట్టారు. కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2025 జనవరి , ఫిబ్రవరి నెలలకు వేతన బకాయిలు తక్షణం చెల్లించాలని కోరారు. పారిశుద్ధ్య కార్మికులను ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పాఠశాలలో ఉంచుతున్నారని, వారికి పాఠశాల తాళాలు అప్పగిస్తూ పెంచిన పని భారం తగ్గించేలా చర్యలు తీసుకోవాలని లేకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు పాఠశాల ఆయాలు పాల్గొన్నారు.

## స్త్రీల హక్కుల కోసం కృషిచేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే




**బద్వేల్ మార్చి 10 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక సుందరయ్య భవనము నందు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) బద్వేలు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఐద్వా పట్టణ ఉపాధ్యక్షురాలు షేక్ కైరున్ బీ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే నేటి మహిళలకు ఆదర్శమూర్తి అని స్త్రీ అభ్యున్నతి కై కృషి చేసిందని,మహిళా మూర్తులకు సావిత్రిబాయి పూలే ఆదర్శనీయమని, ఆమెను ఆదర్శంగా తీసుకొని మహిళలు హక్కుల కోసం పోరాడాలని తెలిపారు. సావిత్రిబాయి పూలే జనవరి 3 1831 లో జన్మించి మార్చి 10 1897లో పూణేలో మరణించారని,ఆమె భర్త గొప్ప సంఘ సంస్కర్త అయిన మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. దేశంలో మహిళలకు మొదటి పాఠశాల నిర్మించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. సావిత్రిబాయి పూలే ఒక భారతీయ ఉపాధ్యాయురాలు సామాజిక సంస్కర్త భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అన్నారు. మహారాష్ట్రలో జ్యోతిరావు పూలేతో కలిసి భారత దేశంలో మహిళల హక్కులను మెరుగుపరచడంలో ఆమె కీలక పాత్ర పోషించిందన్నారు. ఆమెను భారతదేశ స్త్రీవాదన ఉద్యమానికి మార్గదర్శకరాలిగా భావిస్తారన్నారు.కులం మరియు లింగం ఆధారంగా ప్రజలపై వివక్షత మరియు అన్యాయమైన ప్రవర్తనను రద్దు చేయడానికి ఆమె ఎంతో కృషి చేసిందన్నారు. అటువంటి గొప్ప మహిళామూర్తి అయిన సావిత్రిబాయి పూలే ని స్మరించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.కానీ నేడు దేశంలో మహిళలు,స్త్రీ లు చదువు కోసం గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా దూరం అవుతున్నారన్నారు. దేశంలో నేడు మహిళలపై నిత్యం దాడులు,అత్యాచారాలు ఎక్కువ అయ్యాయని మహిళలకు రక్షణ కరువైందని అన్నారు.బలమైన చట్టాలు వున్నప్పుడే దోషులకు కఠినమైన శిక్షలు పడినప్పుడే మహిళలపై దాడులు,అత్యాచారాలు తగ్గుతాయని అన్నారు.మహిళలు ఉన్నత చదువులు చదివి మార్గదర్శకులు అవ్వాలని దానికి ప్రభుత్వాల సహకారాలు వుండాలని అన్నారు.హక్కుల కోసం మహిళలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు సగిలి రాయప్ప, ఐద్వా మహిళా సంఘము పట్టణ నాయకురాళ్లు బాలమ్మ, రత్తమ్మ, మస్తాన్ బీ, రామలక్ష్మమ్మ, మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన మండల అధ్యక్షుడు- పసుపులేటి రాము - చలో పిఠాపురం కి తరలి వెళ్లాలి

### కాలర్ ఎగరేసి పండుగ చేద్దాం ఛలో పిఠాపురం




**ప్రజాజ్యోతి న్యూస్, జీలుగుమిల్లి** చలో పిఠాపురం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని మండల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి రాము పిలుపునిచ్చారు. జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో కూడా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు అని చెప్పారు. జీలుగుమిల్లి మండలంలోని 12 పంచాయతీల నుండి పార్టీ కార్యకర్తలు, వీర మహిళలు, జనసేన పార్టీ అభిమానులు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

## ముద్రగడ గిరిబాబు ని కలిసిన కత్తిపూడి కార్యకర్తలు



**ప్రతిపాడు నియోజకవర్గం శంఖవరం ప్రజా జ్యోతి రిపోర్టర్** శంఖవరం మండలం కత్తిపూడి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు మండల కన్వీనర్ నరాల శ్రీను , జిల్లా సమాచార హక్కు చట్టం అధ్యక్షులు గౌతు స్వామి,గౌతు వాసు ఆధ్వర్యంలో ముద్రగడ నివాసంలో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేలా ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. గిరిబాబును కత్తిపూడి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు శాలువాతో సత్కరించారు.

## శ్రీ భారతి విద్యనికేతన్ లో 10 వ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని శ్రీ సరస్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు** -ప్రత్తిపాడు: మండలంలోని ఒమ్మంగి శ్రీ భారతి విద్యా నికేతన్ లో పదో తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణశాతం సాధించాలని సరస్వతి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 15 తేదీ నుండి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు ఉత్తీర్ణత సాధించాలని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం శ్రీ భారతి విద్యాసంస్థల అధినేత సుంకర వీరబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణతో 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు ముందుగా విఘ్నేశ్వర స్వామి పూజ నిర్వహించారు. అనంతరం శ్రీ సరస్వతి దేవి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి వేద ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత సుంకర వీరబాబు మాట్లాడుతూ విద్యార్థులు ముందుగా పరీక్షలు ఎలా రాయాలి అనే అంశంపై వివరించారు. అనంతరం విద్యార్థులకు విద్యాబుద్ధుల నేర్పిన ఉపాధ్యాయులు ఆశీస్సులు తీసుకుని అనంతరం అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఏవోలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

# వైస్సార్ కాలనీకి దారేది ?



తక్షణం దారి చూపాలంటూ

ప్రజా చైతన్య సైకిల్ యాత్ర లో ధ్వజమెత్తిన సిపిఎం నేతలు.

కోడూరు మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కాలనీకి రోడ్డు లేకపోవడం దారుణం. ప్రజలే చందాలు వేసుకొని రోడ్లు వేసుకుంటే ఇంకా ప్రభుత్వం ఎందుకు. తక్షణం రోడ్డు నిర్మించాలి.

---- సిపిఎం జిల్లా కార్యదర్శి జే.ఎన్.వి.గోపాలన్ డిమాండ్











**పోడూరు,మార్చి10,ప్రజాజ్యోతి న్యూస్.వైస్సార్** కాలనీ కి దారేదని సిపిఎం జిల్లా కార్యదర్శి జెవిస్వి గోపాలన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని మండలకేంద్రమైనపోడూరులో ఇల్లు, ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు,వైస్సార్ కాలనీల్లో మౌలిక సదుపాయాలువంటి సమస్యల పరిష్కారానికి సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ప్రజా చైతన్య సైకిల్ యాత్ర పాలకొల్లు నుండి జిన్నూరు మీదుగా ఆదివారం రాత్రి పోడూరుచేరుకుంది .మండ లకన్వీనర్ కాకర వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శిజెవిస్వి. గోపాలన్ తో కాలనీవాసులు మాట్లాడుతూ పోడూరు లోచంద్రరాజు చెరువువద్ద 2021-2023 లో ఇచ్చిన జగనన్న లేఅవుట్లో 176 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారని, మౌలిక సదుపాయాలు లేవని, ముఖ్యంగా దారి లేదని ఊరిబయటకు ఎలావెల్లాలో తెలియడం లేదని వాపోయారు. దారి కోసం డబ్బులు తీసుకోని దారి ఇవ్వలేదని స్థానికలు తెలిపారు. కొద్ది మందికి మాత్రమే గతంలో ఇళ్ల నిర్మాణం జరిగిందని పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణాలు జరిగి సొంతిల్లు పొందని లబ్ధిదారులు చాలా మంది ఉన్నారని తెలిపారు. ఈసందర్భంగా

జె ఎస్వి గోపాలన్ మా ట్లాడుతూ పేదవాడి సొంతింటి కలను నిజం చేయాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వానికి రెడ్ బుక్ పై ఉన్న చిత్తశుద్ధి హామీల అమల్లోలేదనివిమర్శించారు. తక్షణం ఇళ్ల సమస్యను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఈ సైకిల్ యాత్ర 560కిలోమీటర్ల మేర 22 మండలాలు, ఆరు పట్టణాల మీదుగా వెళ్తుందని, ఈ యాత్రలో వచ్చే ప్రజా సమస్యల పరిష్కారానికై ఈ నెల 17వ తేదీన జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున ధర్నానిర్వహిస్తున్నా మన్నారు. సోమవారం ఉదయం పోడూరు నుండి మినిమించిలి పాడు వెళ్లి అక్కడ ఉన్న వైస్సార్ కాలనీని సందర్శించి కాలనీవాసులతో మాట్లాడారు. అక్కడ 73 మందికి పట్టాలిచ్చారని, మౌలిక సదుపాయాలు మాత్రం సూన్యం అన్నారు. ఇళ్లస్థలాలులేనిలబ్ధిదారులకు స్థల సేకరణ చేశారు గాని పూర్తిస్థాయిలో రోడ్లు వేసిఇళ్లునిర్మించిఇవ్వలేద న్నారు. ప్రభుత్వంసంబంధిత అధికారులు ఆ స్థలాన్ని పూర్తిస్థాయిలో రోడ్లు వేసి లబ్ధిదారులకు తక్షణం లేఅవుట్లో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరంమిని మించిలిపాడు నుండి సైకిల్ యాత్ర ఆచంటవేమవరం మీదుగా ఆచంటచేరుకుంది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జెక్కంశెట్టి సత్యనారాయణ, కారుమంచి క్రాంతిబాబు, మండల కమిటి సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత ఆలయ 12వ వార్షికోత్సవ వేడుకలు



**కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ రవి** కిర్లంపూడి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో 12వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వార్షికోత్సవ వేడుకలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు గత కొన్ని రోజులుగా ఆలయ అభివృద్ధి కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.12వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో 12 లక్షల లలిత సహస్రనామ పారాయణ చేసేందుకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు.దీంతో మూడు జిల్లాల నలుమూలల నుండి మహిళలు,భక్త బృందాలు భారీ సంఖ్యలో ఉదయం కిర్లంపూడి వాసవి మాత ఆలయానికి చేరుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు మురళి శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి వివిధ పుష్పాలతో అలంకరించి వేద పండితులచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి సామూహిక లలితా పారాయణ 12 లక్షల లలితా సహస్రనామ పారాయణ చేశారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఆలయ కమిటీ వారు ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని విందు స్వీకరించారు.

## యువత పోరు పోస్టర్‌ను ఆవిష్కరించిన రెడ్డి శాంతి..



**పాతపట్నం మార్చి 10, ప్రజా జ్యోతి న్యూస్.** వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ఈ నెల 125 తేదీన యువత పోరు నిర్వహించనున్న కార్యక్రమానికి అందరూ మద్దతు ఇవ్వాలని పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి విజ్ఞప్తి చేశారు. ఈరోజు సోమవారం నాడు పాతపట్నం వైఎస్సార్సీపీ క్యాంప్ కార్యాలయంలో యువత పోరు పోస్టర్ ను స్థానిక వైసిపి నాయకులతో కలిసి రెడ్డి శాంతి ఆవిష్కరించారు. దీనిలో భాగంగా శాంతి మాట్లాడుతూ.. వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 12వ 6 తేదీన యువత పోరు కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో వసతి దీవెన బకాయిలు పెద్ద ఎత్తున పేరుకుపోయాయి. విద్యార్థులు చదువుకునేందుకు ఇబ్బందలు పడుతున్నారు. పేద విద్యార్థులు వ్యవసాయ బాట పట్టే విషమ పరిస్థితిని కల్పించారు. బకాయిలు తీర్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదు. కార్యక్రమంలో భాగంగా ర్యాలిని నిర్వహిస్తున్నాం. ఈ ప్రభుత్వంలో సూపర్ సిక్స్ లేదు.. సూపర్ సెవెన్ లేదు. నిరుద్యోగ భృతి అంశాన్ని పక్కన పెట్టేశారు. ఇరవై లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. మెడికల్ కాలేజ్ లను ప్రభుత్వం రంగం నుండి ప్రవేటు రంగానికి మార్చేసి పప్పు బెల్లాల్లా అమ్ముకునేందుకు సిద్ధం మయ్యారు., జగనన్న హయంలో పేద ప్రజలు ధీమాగా ఉండేవారు. చదువు విషయంలో బెంగ పడేవారు కాదు. జగన్ మంచి చేస్తారనే నమ్మకం వారిలో ఉండేది, నేడు కుటమి ప్రభుత్వంలో వారు చేస్తున్న .తప్పులు బయటపడతాయని వైఎస్సార్సీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వటం లేదు. చంద్రబాబు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు..

# అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.



**పోడూరు /ఆచంట.మార్చి 10,ప్రజాజ్యోతి న్యూస్.** అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జె ఎన్ వి గోపాలన్ అన్నారు. ప్రజా చైతన్య సైకిల్ యాత్ర సోమవారం ఉదయం ఆచంట మండలం ఆచంట వేమవరం పెంట, నుంచి ఆచంట వేమవరం జగనన్న కాలనీకి చేరుకుంది. ఈ సందర్భంగా సైకిల్ యాత్రకు సిపిఎం నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జగనన్న కాలనీలో త్రాగునీరు,, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ లేక అనేక ఇబ్బందులు గురవుతున్నామని, త్రాగునీరు ఉప్పగా ఉంటుందని, రు 20 ఖర్చు పెట్టుకుని టిన్ వాటర్ తాగుతున్నామని స్థానికులు సిపిఎం నాయకులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మూడు సెంట్లు భూమి ఇవ్వాలని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న బడ్జెట్లో కాలనీ కి సంబంధించి మౌలిక సదుపాయాలు కల్పనకు అత్యధిక నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పంచాయతీ నీరు శు భ్రత లేని కారణంగా లబ్ధిదారులు కొనుక్కుని త్రాగవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారులు ఇల్లు కట్టుకునేందుకు రు 5 లక్షలు రణం అందజేయాలని, పాత బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు ఈ ప్రజా చైతన్య యాత్ర చేపట్టినట్లు ఆయన వివరించారు. ప్రజా సమస్యలపై ఉద్యమిస్తామని దీనిలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఇల్లు లేని పేదలందరికీ ఇల్లు కట్టించే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 17వ తేదీన జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే బాధిత ప్రజలంతా పాల్గొని రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేతలు జక్కం శెట్టి సత్యనారాయణ, కేతా గోపాలన్, మామిడి శెట్టి రామాంజనేయులు, క్రాంతి బాబు, మండల నాయకులు పి మోహన్ రావు, తలుపురి బుల్లబ్బాయి, సిర్రా నరసింహమూర్తి, గుత్తుల రంగారావు, బండి రంగారావు, కొండేటి సత్యనారాయణ, సిర్రా విగ్నేశ్వరుడు, కుసుమే జయరాజు, తోటపల్లి సత్యనారాయణ, దేవాబత్తుల రాధాకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## పేదల అవసరాలకు అనుగుణంగా బడ్జెట్ సవరించాలి.



పోడూరు /పెనుగొండ, మార్చి 10,ప్రజాజ్యోతి న్యూస్.గూడు లేని పేదవారికి గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు స్థలం ఇస్తానని, 4 లక్షలు రుణం ఇస్తామని ప్రకటించిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఆ మేరకు బడ్జెట్లో నిధులు కేటాయించలేదని, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జేఎన్వి గోపాలం అన్నారు. సోమవారం పెనుగొండ గోంగూరత్వం సెంటర్లో జరిగిన ప్రజా చైతన్య సైకిల్ యాత్రను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ కాలనీలలో త్రాగునీరు, రోడ్లు, విద్యుత్ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈనెల 8వ తేదీ నుండి 16వ తేదీ వరకు జరిగే సైకిల్ యాత్ర ద్వారా పలు ఇళ్ల స్థలాల కాలనీలు, పేదల నివాస ప్రాంతాల్లో పర్యటించిన సిపిఎం బృందం పలు సమస్యలను పేదలను పట్టిపీడిస్తున్నాయని ఆ మేరకు రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించి, మూడు సెంట్లు స్థలాన్నిఇవ్వాలని, ఐదు లక్షల రుణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. 2014 నుండి 2019 వరకు ప్రభుత్వ కాలనీలలో ఇల్లు నిర్మించుకున్న వారికి పశ్చిమగోదావరి జిల్లాలో 40 కోట్లు పైగా బకాయిలు చెల్లించాలని తెలిపారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించి పేదల నివసించే ఇళ్ల కాలనీలకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ఆదబకాయలు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కె రాజా రామ్మోహన్ రాయ్, జక్కం శెట్టి సత్యనారాయణ, క్రాంతి బాబు, గొర్ల రామకృష్ణ పలువురు మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# యువత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి.వైసీపీ నేతలు పిలుపు.



**పోడూరు, మార్చి 10, ప్రజాజ్యోతి న్యూస్.** విద్యార్థులు నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ కూటమి సర్కారుపై నిరసనగళం చేపట్టాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డిపిలుపు మేరకు ఆచంట నియోజకవర్గం వైయస్ఆర్సీపీ ఆధ్వర్యంలో బుధవారం జరగబోయే యువత పోరు బాట కార్యక్రమం ను ఆచంట నియోజకవర్గం రాష్ట్ర మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజు ఆదేశాలు మేరకు వారితనయులు యువనాయకులు చెరుకువాడ వెంకట నరసింహారావు అధ్యక్షతన తూర్పు పాలెం కార్యాలయంలో ఫీజు రీయంబర్స్ మెంట్, మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం, నిరుద్యోగ భృతి పలు సమస్యలపై తూర్పు పాలెం కార్యాలయంలో నిరసనగళం పోస్టర్ ను సోమవారం ఆవిష్కరించారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూత్రైమాసికాలుగా ఫీజు రీయంబర్స్ మెంట్, వసతి దీవెన కింద ఇవ్వాల్సిన రూ.4,600 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నిరుద్యోగ యువతకు నెలకు 3000 రూపాయలు భృతి ఇవ్వాలని,కొత్త మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులో ఉంచాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు నిరుద్యోగులతో కలిసి అన్ని కలెక్టర్ కార్యాలయాలకు వారి డిమాండ్లతో వినతి పత్రం అందజేయుటకు తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు కర్రీ రామలింగేశ్వరరెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి గుబ్బల వీరబ్రహ్మం, జిల్లా సెక్రెటరీ సుంకర నాగబాబు, పోడూరు మండలం జడ్పిటిసి గుంటూరు పెద్దిరాజు, పెనుమంత్ర మండలం జడ్పిటిసి కర్రీ గౌరీ సుభాషిని, మండలం ఎంపీపీ సబ్బితి సుమంగళి, పెనుమంత్ర మండలం ఎంపీపీ కర్రి వాసురెడ్డి, పెనుగొండ మండలం ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్లు, సర్పంచులు, గ్రామ అధ్యక్షులు, వైఎస్ఆర్సిపి నాయకులు, పాల్గొన్నారు.

## డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల

# ఆరోగ్యానికి ఎంతో లాభం!



మీ ఆహారం మీ ఆరోగ్యంపై సానుకూల లేదా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. అందుకే మీ రోజు వారి భోజనంలో ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారం తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని వైద్య ఆరోగ్య నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. మీరు ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉండాలనుకుంటే మీ ఆహారంలో కొన్ని డ్రై ఫ్రూట్స్‌ను చేర్చుకోవాలని సూచిస్తున్నారు. డ్రై ఫ్రూట్స్‌ను సరైన పరిమాణంలో సరైన రీతిలో తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని చెబుతున్నారు. డ్రైఫ్రూట్స్ తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. రోజూ గుప్పెడు డ్రైఫ్రూట్స్ తీసుకుంటే.. నీరసం, నిస్సత్తువ దరిచేరవు, శరీరానికి కావలసిన పోషకాలు అందుతాయి. వాటిలో ముఖ్యంగా ఈ ఐదు డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

ఎండుద్రాక్ష : ఎండుద్రాక్షలో విటమిన్–బి, సి ఖనిజాలు ఉంటాయి. వీటిల్లో ఐరన్, పొటాషియం, మెగ్నీషియం యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి సహజమైన చక్కెరలు కలిగి ఉంటాయి. ఉదయం లేదా మధ్యాహ్నం పనిలో శక్తి పుంజుకోవడానికి వీటిని తినవచ్చు. ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల ఇవి ప్రేగు ఆరోగ్యానికి దోహదపడతాయి. మలబద్ధకాన్ని నివారిస్తాయి. జీర్ణఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఎండుద్రాక్షలో కాల్షియం, బోరాన్ ఉంటాయి. ఇవి ఎముకలకు బలాన్ని చేకూర్చుతాయి. వీటిలో ఉండే పొటాషియం శరీరంలో సోడియం స్థాయిని నియంత్రణలో ఉంచుతుంది. రక్తపోటును కూడా నియంత్రిస్తుంది.

పిస్తా పప్పులు: ఈ పప్పులో జింక్ అధికంగా ఉంటుంది. వీటిలో విటమిన్ బి 6 ఉంటుంది. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతోంది. వీటిలో సెలీనియం యాంటీఆక్సిడెంట్?గా పని చేస్తోంది. ఇది కణాలు దెబ్బతినకుండా కాపాడుతోంది. వీటిలో జింక్.. వైరల్ ఇన్ఫెక్షన్లనే కాదు.. వాటి తీవ్రతను సైతం తగ్గిస్తుంది. వీటిలో ఏఎండీ.. కంటిశుక్లాలు, కళ్ళపై ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి ఉపయోగపడుతుంది. తద్వారా కంటి దృష్టిని కాపాడుతుంది. పిస్తాపప్పులో పాలీఫెనాల్స్, కెరోటినాయిడ్లు రోగనిరోధక కణాల కార్యకలాపాలను పెంచుతుంది. ఇందులోని ప్రీ బయోటిక్ లక్షణాలు పేగులోని బ్యాక్టీరియాను పోషిస్తుంది. ఇది శ్లేష్మ పొర రోగనిరోధక వ్యవస్థను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

వాల్‌నట్స్: వాల్‌నట్స్‌లో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, విటమిన్స్, మినరల్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి మెదడు, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. 100 గ్రాముల వాల్‌నట్స్ తినడం వల్ల 654 కేలరీల శక్తి లభిస్తుంది. వాల్‌నట్స్ తింటే మెటాబలిజం రేటు కూడా పెరుగుతుంది. వాల్‌నట్స్‌లో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇందులోని ఫైబర్ కడుపు నిండిన ఫీల్ అందిస్తుంది. వాల్‌నట్స్ తింటే ఆకలి వేయదు. ఫలితంగా బరువు తగ్గొచ్చు. ఇవి గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. మానసిక సమస్యలను కూడా తొలగిస్తాయి.. వాల్‌నట్స్ తినడం వల్ల మెదడు, నరాల వ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. ఇది చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంలో సహాయపడతాయి. దీంతో ఎముకలు, దంతాలు బలంగా, దృఢంగా ఉంటాయి. కండరాలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి.

ఖర్జూరం: ఖర్జూరాల్లోని ఫైబర్, విటమిన్లు జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంతో పాటూ పొట్టను శుభ్రం చేస్తాయి. ఖర్జూరాలు విరివిగా తీసుకోవడం వల్ల మలబద్ధకాన్ని నివారిస్తాయి. మెదడు పనితీరును మెరుగుపరచడంలో ఖర్జూరాలు ఎంతో సాయపడతాయి. ఖర్జూరాల్లోని కాల్షియం, ఫాస్పరస్, వంటి ఖనిజాలు ఎముకల వ్యాధులను దూరం చేస్తాయి. నానబెట్టిన ఖర్జూరాలు తినడం వల్ల ఎసిడిటీ కంట్రోల్లో ఉంటుంది. చర్మం, జుట్టు సంరక్షణలో కూడా ఖర్జూరాలు ప్రయోజనకరంగా పనిచేస్తాయి. ఖర్జూరాల్లోని ఐరన్ కంటెంట్ హిమోగ్లోబిన్ ఉత్పత్తికి దోహదపడుతుంది. ఖర్జూరంలో విటమిన్ డి కంటెంట్ వృద్ధాప్య ప్రక్రియను ఆలస్యం చేస్తాయి. మీరు రోజంతా ఉత్సాహంగా ఉండాలనుకుంటే, ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో ఖర్జూరం తినడం ప్రారంభించాలి.

## మీరు ఆరోగ్యంగా ఉండాలా..?



ఆరోగ్యంగా ఉండాలంటే సరైన ఆహారాన్ని తీసుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా జీర్ణక్రియ బాగా పని చేయాలంటే, కడుపుకు మేలు చేసే ఆహారాలను తీసుకోవాలి. మంచి బ్యాక్టీరియాలను పెంచే ఆహారాలు, ప్రోబయోటిక్, ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు జీర్ణవ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఆరోగ్యంగా ఉండాలంటే సరైన ఆహారాన్ని తీసుకోవడం చాలా అవసరం. శరీరానికి మేలు చేసే ఆహారం తింటే కేవలం శక్తినే కాకుండా కడుపు ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరచుకోవచ్చు. మన కడుపు ఆరోగ్యంగా ఉంటే శరీరంలోని హార్మోన్లు సమతుల్యంగా ఉంటాయి, జీర్ణక్రియ బాగా పనిచేస్తుంది, శరీరంలో అనవసరమైన కొవ్వు తగ్గుతుంది. కడుపులో మంచి బ్యాక్టీరియా పెరుగుదల కోసం కొన్ని ప్రత్యేకమైన ఆహారాలను మన రోజువారీ జీవనశైలిలో చేర్చుకోవాలి. ఆకుకూరలు, అల్లం కలిపి స్మూతీగా తీసుకుంటే ఇది శరీరంలో వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. అల్లం సహజసిద్ధమైన ఔషధ గుణాలు కలిగి ఉండటంతో జీర్ణక్రియను మెరుగుపరిచే శక్తిని కలిగి ఉంటుంది. ఆకుకూరల్లో ఉండే పోషకాలు కడుపులో మంచి బ్యాక్టీరియాల పెరుగుదలకు సహాయపడతాయి. ఓట్స్ ఆరోగ్యానికి చాలా మంచివి. వీటిలో పీచు ఎక్కువగా ఉండటంతో జీర్ణక్రియ బాగా జరుగుతుంది. ఓట్స్‌లో అవిసె గింజలు, బెర్రీలు కలిపి తింటే కడుపు ఆరోగ్యం మెరుగుపడుతుంది. బెర్రీలలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని విషతత్వాలను బయటకు పంపించడంలో సహాయపడతాయి. అరటిపండులో ఉండే సహజ పీచు జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. దీనికి బాదం వెన్న, దాల్చిన చెక్క కలిపి తింటే శరీరానికి కావాల్సిన మంచి కొవ్వులు అందుతాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరిచే గుణాన్ని కలిగి ఉంటుంది. పెరుగు మంచి ప్రొబయోటిక్ ఆహారం. ఇందులో సహజసిద్ధమైన బ్యాక్టీరియా ఉంటుంది, ఇది జీర్ణక్రియను మెరుగుపరిచి, మంచి బ్యాక్టీరియాలను పెంచేలా సహాయపడుతుంది. రోజూ కొంత పెరుగు తీసుకుంటే కడుపు సమస్యలు తగ్గుతాయి. గుడ్లు ప్రోటీన్ లో పుష్కలంగా ఉంటాయి. కిమ్చి లేదా ఉప్పుకొట్టిన క్యాబేజీ లాంటి పులిసిన పదార్థాలతో కలిపి తింటే, కడుపు ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. ఇవి జీర్ణవ్యవస్థను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. అవకాడో టోస్ట్‌ను పులిసిన పదార్థాలతో కలిపి తింటే శరీరానికి మేలు కలుగుతుంది.


# వెండి గ్లాసులో నీళ్లు తాగడం అంత మంచిదా..



మనం లోతుగా చూడాలేకానీ ఆయుర్వేదంలో ఎన్నో వ్యాధులకు సింపుల్ పరిష్కారాలున్నాయి. అలాంటిదే ఒకటి వెండి పాత్రల్లో ఆహార పానీయాలు తీసుకోవడం. ఇప్పుడంటే వెండి ధరలు కొండెక్కి కూర్చున్నాయి క్షానీ, ఒకప్పుడు చాలా మంది ఇళ్లలో వెండి పాత్రలు ఉండేవి. భోజనానికి కూడా వీటినే ఉపయోగించేవారు. వీటిని వాడటం వల్ల ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న ఎన్నో జీవనశైలి వ్యాధుల నుంచి బయట పడవచ్చని ఆయుర్వేద నిపుణులు చెప్తున్నారు. ఆహారాన్ని వడ్డించే కళ ఎన్నో విషయాలను ప్రతిబింబిస్తుంది. నిజానికి, భారతదేశంలో, వేడుకలు, పండుగల గొప్పతనమంతా ఆహారాన్ని వండటం, వడ్డించే విధానంలోనే చూడవచ్చు. భారతీయ సంప్రదాయాల్లో ముఖ్యంగా పుట్టిన నాటి నుంచి జరిగే అనేక శుభకార్యాల్లో వెండి, బంగారం, రాగి, ఇత్తడి వంటి లోహాలను ఉపయోగిస్తుంటారు. పుట్టిన పిల్లలకు వెండితో తయారు చేసిన చెంచాలు, పాత్రల్లో మొదటి భోజనం తినిపిస్తుంటారు. ఇది కేవలం సంప్రదాయం మాత్రమే కాదు దీని వెనుక అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. వెండి పాత్రలో తినడం ఆరోగ్యకరమైనదని పెద్దలు చెప్తుంటారు. వెండి పాత్రలో తినడం వల్ల జీవక్రియ బాగా పెరుగుతుంది మరియు రోగనిరోధక శక్తి బలపడుతుంది. అంతేకాకుండా, వెండి పాత్రలలో తినడం వల్ల అనేక వ్యాధులు రాకుండా నివారిస్తుందని నిరూపించబడింది. వెండి దాని లోహ స్వభావం పరంగా చల్లగా ఉన్నప్పటికీ, వ్యాధులతో పోరాడటానికి సహాయపడే ఖనిజాలు ఇందులో పుష్కలంగా ఉన్నాయి. నిజానికి, వెండి గ్లాసులో నీరు త్రాగడం వల్ల పిల్లలను కాలానుగుణ సమస్యల నుండి రక్షించడంలో సహాయపడుతుందని గమనించబడింది. వెండి పాత్రలలో ఖనిజాలు ఉండటం నీటిని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది. ఏ రకమైన కల్తీ పదార్థాలతోనైనా పోరాడుతుంది. అందువల్ల, వెండి పాత్రలలో నీరు త్రాగడం ఎల్లప్పుడూ మంచిది. వెండి సారాల్ని అనేక ఆయుర్వేద ఔషధాలలో క్రియాశీల పదార్థంగా ఉపయోగిస్తున్నారు. ఇది ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడటమే కాకుండా, వయసు పెరుగుతున్న కొద్దీ మెదడు శక్తిని పెంచడంలో కూడా సహాయపడుతుంది. అందువల్ల, పిల్లలను ఆరోగ్యంగా ఉంచడానికి వెండి పాత్రల్లో తినిపించడం ఉత్తమ మార్గం. ఆయుర్వేదం ప్రకారం, శరీరం అనేది మూడు దోషాల యొక్క ప్రత్యేకమైన కలయిక. కఫం, పిత్తం మరియు కఫం. వెండి గ్లాసుల్లో నీళ్లు తాగడం వల్ల అదనపు పిత్తం చల్లబడి సమతుల్యం అవుతుందని చెబుతారు. పేగు ఆరోగ్యానికి అంతరాయం కలిగించే హానికరమైన బ్యాక్టీరియాను చంపుతుంది. వెండి గ్లాసులో నీళ్లు తాగడం వల్ల రక్తాన్ని శుద్ధి చేయడం, విషపదార్థాలను బయటకు పంపడం మరియు మొత్తం జీవక్రియ మెరుగుపడుతుందని చెబుతారు. మెదడు కణాలను ఆక్సీకరణ ఒత్తిడి మరియు ఫ్రీ రాడికల్ నష్టం నుండి కాపాడుతుంది. ఇది పార్కిన్సన్స్ మరియు అల్జీమర్స్ వంటి న్యూరోడీజెనరేటివ్ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వెండికి సహజంగా చల్లబరిచే లక్షణాలు ఉండటం వల్ల శరీరంలోని అదనపు వేడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా వేడి వాతావరణంలో, వెండి కప్పు నుండి నీరు త్రాగడం వల్ల శరీర అంతర్గత ఉష్ణోగ్రతను నిర్వహించడానికి మరియు శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. వెండికి యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయని చెబుతారు.

## ఇలాంటి సమస్యలతో బాధ పడేవాళ్లకు

# పైనాపిల్ విషంతో సమానం!



చలికాలం, వేసవికాలం..ప్రతి సీజన్‌లోనూ పండ్లు తినడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కొంత మంది సీజన్ లేని పండ్లను కూడా ఎక్కువగా తినడానికి ఇష్టపడతారు. అలాగే కొందరు పైనాపిల్‌ను ఇష్టంగా తింటూ ఉంటారు. ముక్కలుగా కట్ చేసుకుని, జ్యూస్ చేసుకుని రకరకాలుగా తింటుంటారు. అయితే, మీరు కూడా పైనాపిల్ ఇష్టంగా తింటున్నారా..? అయితే, మీరు మీ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే పైనాపిల్ ఎక్కువగా తీసుకోవడం వల్ల మీ శరీరానికి హాని కలిగించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. పైనాపిల్ ను అధికంగా తినడం వల్ల మీకు అనేక సమస్యలు వస్తాయి. పైనాపిల్ ఒక పోషకాలున్న పండు. ఇందులో విటమిన్ సి, మాంగనీస్, ఫైబర్, పొటాషియం, విటమిన్ బి6, రాగి లాంటివి పుష్కలంగా ఉంటాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. జీర్ణక్రియకు సహాయపడుతుంది. చర్మం, కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. వాపును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. కానీ, పైనాపిల్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. దీంతో గుండెల్లో మంట, వాంతులు, కడుపు నొప్పి వంటి సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి, పైనాపిల్‌ను తక్కువ పరిమాణంలో మాత్రమే తినాలి. పైనాపిల్‌లో ఉండే ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. అయితే అసిడిటీ సమస్యలతో బాధ పడేవాళ్లకు పైనాపిల్ వల్ల లాభం కంటే నష్టం ఎక్కువగా కలుగుతుంది. అలగే, డయాబెటిక్ రోగులు పైనాపిల్ తినకూడదు. ఎందుకంటే ఇది చాలా తీపిగా ఉంటుంది. దానిలో చక్కెర శాతం చాలా ఎక్కువగా ఉంటుంది. డయాబెటిక్ రోగులు పైనాపిల్ తింటే, వారి చక్కెర స్థాయి పెరుగుతుంది. సమస్య పెరిగే అవకాశం ఉంది. మరికొంత మందికి పైనాపిల్ తిన్న తర్వాత అలెర్జీ సమస్యలు కూడా వస్తాయి. వారికి ముక్కులో దురద, గొంతు నొప్పి వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంటుంది. మీకు ఇలాంటివి ఏదైనా సమస్య ఉంటే వెంటనే దాన్ని తినడం మానేయండి. గర్భిణీ స్త్రీలు పైనాపిల్ తినకుండా ఉండాలి. ఎందుకంటే పైనాపిల్ కోర్ గర్భిణీ స్త్రీలలో రక్తస్రావం కలిగిస్తుంది. కొంతమందికి దంతాల సమస్యలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి అలాంటి పరిస్థితిలో అలాంటి వ్యక్తులు పైనాపిల్ తినకూడదు. ఎందుకంటే తీపి, పుల్లని రెండూ ఉండటం వల్ల, ఇది మీ దంతాలలో సున్నితత్వం వంటి సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి, పైనాపిల్ ను అధికంగా తీసుకోవడం మానుకోవాలి. రోజుకు కేవలం 200 మిల్లీగ్రాములు మాత్రమే పైనాపిల్ తీసుకోవాలి. అంతకు మించి తీసుకుంటే మాత్రం కిడ్నీ సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయి. పైనాపిల్ ను పరిమితికి మించి తీసుకుంటే ఆరోగ్యం క్షీణించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. శ్వాసకోశ సమస్యలు, చర్మ సంబంధిత సమస్యలతో బాధ పడేవాళ్లు సైతం పైనాపిల్ కు వీలైనంత దూరంగా ఉంటే మంచిది. నోటిపూత సమస్యతో బాధ పడే వాళ్లు సైతం పైనాపిల్ ను తినడం ఆరోగ్యానికి నష్టం చేకూర్చుతుంది. రక్తం గడ్డ కట్టడం లాంటి సమస్యలతో బాధ పడేవాళ్లు సైతం పైనాపిల్ ను ఎక్కువగా తీసుకోకూడదు.

# ఒక్క లీక్.. డిస్కషన్ అంతా దీని గురించే



రాజమౌళి-మహేశ్ బాబు కాంబోలో ఓ సినిమా తీస్తున్నారు. దీని షూటింగ్ ప్రస్తుతం ఒడిశాలోని కోరాపుట్ కొండల్లో జరుగుతోంది. అయితే చిత్రీకరణ జరుగుతున్న టైంలో రహస్యంగా తీసిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో లీకైంది. దీన్ని చూసిన చాలామంది ఏకంగా కథ ఇదే అని కొన్ని చెప్పేస్తున్నారు. లీకైన వీడియోలో మహేశ్ బాబు నడుచుకుంటూ వస్తుండగా.. డిఫరెంట్ గా ఉండే వీల్ ఛైర్ లో పృథ్వీరాజ్ కూర్చుని ఉంటాడు. కాసేపటికి మహేశ్ ని మోకాళ్లపై కూర్చోబెడతారు. వీడియో ఇంతవరకే ఉంది. కానీ పలువురు నెటిజన్స్ మాత్రం కథ ఏమై ఉంటుందా అని చెప్పి అల్లేస్తున్నారు. పృథ్వీరాజ్ ఏదో నిధి కోసం వెతుకుతుంటాడు. ఈ క్రమంలోనే నడవలేని స్థితికి వెళ్తాడని.. దీంతో మహేశ్ బాబుని ఆ నిధి వెతికేందుకు ఒప్పిస్తాడని.. ఇలా నోటికొచ్చినదంతా మాట్లాడుతూ సోషల్ మీడియాలో డిస్కషన్లు పెట్టేస్తున్నారు. ఇది నిజమా కాదా అనే సంగతి పక్కనబెడితే సినిమా మాత్రం జంగిల్ అడ్వెంచర్ అని మాత్రం తెలుసు. రూ.1000 కోట్ల వరకు బడ్జెట్ తో ఈ సినిమాను తీస్తున్నారని.. ప్రస్తుతం ఒడిశాలో షూటింగ్ జరుగుతోందని.. త్వరలో వైజాగ్, శ్రీలంక, కెన్యా తదితర ప్రాంతాల్లో చిత్రీకరణ జరగనుందని సమాచారం. చూడాలి మరి ఏం జరుగుతుందో?



# చేతులు మారిన నాని సినిమా?

టాలీవుడ్లో గ్యాప్ లేకుండా సినిమాలు చేస్తూనే క్వాలిటీ, వెరైటీ చూపించే హీరో నాని. దసరా, హాయ్ నాన్న, సరిపోదా శనివారం.. ఇలా ఏడాదిన్నర వ్యవధిలో మూడు భిన్న చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించాడు. ఇక ఈ వేసవికి నాని నుంచి రాబోతున్న 'హిట్-3' మీద కూడా భారీ అంచనాలే ఉన్నాయి. ఒక సినిమా చేస్తుండగానే.. ఇంకో సినిమాకు అన్నీ సిద్ధం చేసుకుని.. కొత్త చిత్రం విడుదలైన వెంటనే ఆ చిత్రాన్ని పట్టాలెక్కించడం నానికి అలవాటు. ఈసారి కూడా అలాగే ప్లాన్ చేసుకున్నాడు కానీ.. తాను ఓకే చేసిన చిత్రాన్ని డైరెక్ట్ చేయాల్సిన వ్యక్తి సందిగ్ధంలో ఉండడం వల్ల అది వెంటనే పట్టాలెక్కే పరిస్థితి లేదు. 'హిట్-3' తర్వాత సుజీత్ దర్శకత్వంలో సినిమాను ఓకే చేశాడు నాని. కానీ అతను 'ఓజీ' సినిమాను పూర్తిచేయాల్సి ఉంది. అది పవన్ కళ్యాణ్ చేతుల్లోనే ఉంది. కానీ పవన్ ఇంకా 'హరిహర వీరమల్లు'నే పూర్తిచేయలేదు. అది అయ్యాకే 'ఓజీ' పని మొదలుపెడతాడు. కాబట్టి సుజీత్ ఖాళీ అవ్వడానికి టైం పడుతుంది. ఈలోపు నాని ప్యారడైజ్ పూర్తి చేయనున్నాడు. ఇదిలా ఉండగా.. నాని-సుజీత్ సినిమాను నిర్మించాల్సిన డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ ఆ మూవీ నుంచి తప్పుకుందన్నది తాజా సమాచారం. కారణాలేంటన్నది తెలియదు మరి. అలా అని సుజీత్-నాని మూవీ ఆగిపోతుందని అనుకోవడానికేమీ లేదు. నానితో 'శ్యామ్ సింగరాయ్' చిత్రాన్ని ప్రొడ్యూస్ చేసిన వెంకట్ బొల్లినేని లైన్లోకి వచ్చారట. ఈ సినిమాను తన బేనర్లో చేస్తానని.. అందుకోసం ఎన్నిరోజులైనా వెయిట్ చేస్తానని ఆయన అంటున్నారట.

# సమంతలాగే నాకూ ఆ వ్యాధి సోకింది.. చాలామందికి తెలీదు

లకొన్నేళ్లుగా ఆరోగ్యం అస్సలు బాగుండట్లేదంటోంది బిగ్‌బాస్ బ్యూటీ, నటి సనా మక్బుల్ సమంతలాగే తనకు ఆటోఇమ్యూన్ వ్యాధి వచ్చిందని వాపోయింది. శరీరంలోని కణాలు.. అవయవాలపై దాడి చేస్తున్నాయంది. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో సనా మక్బుల్ మాట్లాడుతూ.. కొన్ని అనారోగ్య కారణాల వల్ల నేను ఈ మధ్యే శాఖాహారిగా మారిపోయాను. నేను ఆటోఇమ్యూన్ హెపటైటిస్ రోగినని చాలామందికి తెలియదు.

**2020లో బయటపడింది**

నాకు కాలేయ వ్యాధి ఉంది. ఇది 2020లో బయటపడింది. ఎటువంటి లక్షణాలు లేకపోవడంతో ఈ వ్యాధి ఉందన్న విషయం ఆలస్యంగా తెలిసింది. ఈ వ్యాధి కారణంగా నా శరీరంలోని కణాలు నా అవయవాలపై దాడి చేస్తున్నాయి. అది శరీరమంతటా పాకొచ్చు, కిడ్నీలపైనా దాడి చేయొచ్చు, మోకాళ్ల నొప్పులకు కారణం కావచ్చు, ఇలా ఏదైనా జరగొచ్చు. సమంతకు ఉన్న ఆటోఇమ్యూన్ వ్యాధి మయోసైటిస్. దీని వల్ల ఆమె కండరాల బలహీనతను ఎదుర్కొంటోంది. అలాగే నాకున్న ఆటోఇమ్యూన్ వ్యాధి వల్ల కాలేయం డ్యామేజ్ అవుతోంది.

**నయమవుతుందో.. లేదో!**

స్టెరాయిడ్స్, కొన్నిరకాల ఔషధాలు తీసుకున్నాను. జీవనశైలిలో వస్తున్న మార్పుల వల్ల ఇది వచ్చిందనుకుంటున్నాను. నా ఆరోగ్యం ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియట్లేదు. ఈ వ్యాధి పూర్తిగా నయం అవుతుందో, లేదో కూడా తెలియదు అని చెప్పుకొచ్చింది. సనా మక్బుల్.. దిక్కులు చూడకు రామయ్య, మామ ఓ చందమామ వంటి తెలుగు సినిమాల్లో హీరోయిన్‌గా నటించింది. హిందీ బిగ్‌బాస్ ఓటీటీ మూడో సీజన్ విజేతగానూ నిలిచింది. ప్రస్తుతం మ్యూజిక్ ఆల్బమ్స్‌లో నటిస్తోంది.






# చిరంజీవి మూవీ ప్లేస్‌లో పవన్ సినిమా

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'హరిహరవీరమల్లు' సినిమా విడుదలతేదీ మరోసారి వాయిదా పడబోతోంది. ఈ విషయాన్ని ఇంకా నిర్మాత ఎం. దయాకర్ రావు అధికారికంగా ప్రకటించలేదు కానీ ఫిల్మ్ నగర్ లో ఈ వార్త విశేషంగా చక్కర్లు కొడుతోంది. బ్రిటీషర్స్, మొగలాయి చక్రవర్తుల కాలానికి సంబంధించిన చారిత్రక కథతో ఎ.ఎం. రత్నం సమర్పణలో 'హరిహర వీరమల్లు' తెరకెక్కుతోంది. రెండు భాగాలుగా రాబోతున్న ఈ సినిమా షూటింగ్ తొలి భాగం దాదాపు పూర్తయ్యింది. అయితే పవన్ కళ్యాణ్ పై ఓ కీలక ఘట్టాన్ని రాజస్థాన్ లో చిత్రీకరించాల్సి ఉందని తెలుస్తోంది. దానికి పవన్ కళ్యాణ్ డేట్స్ ఇవ్వలేకపోవడంతో అనివార్యంగా ఈ సినిమా విడుదలను వాయిదా వేయబోతున్నారని సమాచారం. ఆ ఎపిసోడ్ లేకుండానే సినిమాను విడుదల చేయాలని కూడా మేకర్స్ భావించారట. అయితే... అత్యంత కీలకమైన ఆ ఘట్టం లేకుండా విడుదల చేస్తే... అభిమానులు నిరాశ పడే ఆస్కారం ఉందని భావించి, దానికంటే విడుదలను వాయిదా వేయడమే బెటర్ అని అనుకున్నారట. ఇప్పటికే పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా దాదాపుగా పూర్తి చేసిన బృందం ఈ చిత్రాన్ని ఇప్పుడు ముందు అనుకున్న మార్చి 28న కాకుండా మే 9న విడుదల చేస్తుందట. నిజానికి కొంతకాలంగా 'హరిహర వీరమల్లు' సినిమా మార్చి 28న రాకపోవచ్చుననే ప్రచారం జరుగుతోంది. అందుకే ఆ తేదీలలో నితిన్ 'రాబిన్ హుడ్' సంగీత్ శోభన్ 'మ్యాడ్ స్క్వేర్' (%మీఘ్న వానఋతీవ%) మూవీస్ ను ఆ చిత్రాల నిర్మాతలు విడుదల చేయడానికి సిద్ధపడ్డారని తెలిసింది. కానీ మొన్నటి వరకూ 'హరిహర వీరమల్లు' చిత్ర సమర్పకులు ఎ.ఎం. రత్నం మార్చి 28న తమ చిత్రం వస్తుందనే పోస్టర్స్ ద్వారా తెలిపారు. మార్చి చివరి వారంతో ఈ రెండు తెలుగు సినిమాలతో పాటు మోహన్ లాల్, పృథ్వీరాజ్ మలయాళ చిత్రం 'ఎంపరాన్', విక్రమ్ తమిళ చిత్రం 'వీరధీర శూరన్2' కూడా తెలుగులో డబ్ అయ్యి విడుదల కాబోతున్నాయి. ఇప్పుడు 'హరిహర వీరమల్లు' విడుదల వాయిదా పడిందని తెలియడంతో వీరందరూ హ్యాపీ.

అయితే... 'హరిహర వీరమల్లు' సినిమా మే 9న విడుదల కాబోతోందనే వార్తలలో నిజం ఉంటే మాత్రం... ఇప్పటికే ఆ డేట్ ను బ్లాక్ చేసుకున్న ఇద్దరు నిర్మాతలు కాస్తంత ఇబ్బంది పడాల్సిందే. సంక్రాంతి బరిలోకి 'విశ్వంభర' తో దిగాల్సిన మెగాస్టార్ చిరంజీవి తన కొడుకు రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్'కు దారి ఇచ్చి... తన చిత్రాన్ని వాయిదా వేసుకున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు అనుకున్న సమయంలో పూర్తి కాకపోవడంతో 'విశ్వంభర' మేకర్స్ తమ చిత్రాన్ని మే9 కి వాయిదా వేశారు. ఎందుకంటే మే 9 చిరంజీవి కలిసొచ్చిన రోజు. ఆయన నటించిన 'జగదేకవీరుడు అతిలోకసుందరి', 'గ్యాంగ్ లీడర్' చిత్రాలు అదే తేదీన విడుదల అయ్యి, ఘన విజయాలను సొంతం చేసుకున్నాయి. అయితే... ఇప్పుడు తమ్ముడు పవన్ కళ్యాణ్ కోసం చిరంజీవి 'విశ్వంభర' మరోసారి వెనక్కి వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలానే ప్రస్తుతం రవితేజ తన 75వ చిత్రం 'మాస్ జాతర' చేస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com